# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 01 | సంచిక: 294 | హైదరాబాద్ | గురువారం | 10-04-2025 | పేజీలు: 08



రిపోర్టర్లు కావలెను

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459


# మోడీ పరివారం.. గాడ్సే పరివారం

కుల గణన దేశ వ్యాప్తంగా జరగాలి

రాహుల్ హామీకి నిలబడ్డాం

రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వలేదు

మోడీ జాబ్స్ వాగ్దానం..

ఎక్కడ? : సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం)::

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ రాజధానిలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో కుల గణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే అని గర్వంగా తెలిపారు. రాష్ట్రంలోని కుల గణనను తాము విజయవంతంగా పూర్తి చేశామని, అదే తరహాలో దేశవ్యాప్తంగా కూడా జనాభా గణనతో పాటు కుల గణన జరగాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం 21 వేల కోట్ల వ్యవసాయ రుణాలను మాఫీ చేశామని వెల్లడించారు. రైతులపై భారం తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ నిర్ణయం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. పార్లమెంట్‌లో రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రజల గొంతుక అయిన ప్రతిపక్ష నాయకుడికి మాట్లాడేందుకు కూడా అవకాశం ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యానికి హానికరమని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రెండు కోట్ల

మిగతా 2వ పేజీలో

## తెలంగాణ నిధులు ఢిల్లీకి, నీళ్లు ఆంధ్రాకు..

తెలంగాణ నీళ్లను చంద్రబాబు దొంగలించుకుని పోతున్నారు..

రాష్ట్రంలో పరోక్షంగా చంద్రబాబు పాలన కొనసాగుతుంది..

ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి నీళ్ల పై పట్టింపు లేదు: మాజీమంత్రి జగదీష్ రెడ్డి



## కేసీఆర్ ది సాగు భాష.. రేవంత్ ది చావు భాష

తెలంగాణను కేసీఆర్ నిలబెట్టారు..

రేవంత్ రెడ్డి పడగొట్టారు

మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారు

రైతు బంధు, రుణమాఫీ విషయంలో రేవంత్ చెప్పేవన్నీ అబద్ధాలే..

రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ అగ్రనాయకత్వం పట్టించుకోవడం లేదు: హరీష్ రావు



## ఢిల్లీ పార్టీలను నమ్మితే.. తెలంగాణ బతుకు సున్నా

తెలివిలేని దద్దమ్మను సీఎం కుర్చీలో కూర్చోబెట్టారు

కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రం ఆగమవుతున్నది

అగ్రభాగాన ఉన్న రాష్ట్రం పాతాళానికి పోతున్నది

టూరిస్టు పార్టీలను నమ్మితే విధ్వంసం జరుగుతున్నది

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్





## నన్ను చంపినా.. వక్ఫ్ చట్టం అమలు చేయను

బెంగాల్‌లో వక్ఫ్ చట్టం అమలు చేయం

మైనార్టీలకు అండగా ఉంటానన్న మమత

వచ్చే ఏడాది బెంగాల్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు





## హెచ్ సీయూ భూముల వివాదం.. విచారణకు బీఆర్ఎస్ నేతలు

## దక్షిణాది రాష్ట్రాల్లో నాలుగు రోజులపాటు వర్షాలు..

వాతావరణ పరిస్థితులపై ఐఎండీ కీలక అప్డేట్

గంటకు 40–50 కి.మీ వేగంతో గాలులు

తెలుగు రాష్ట్రాల్లో ఈ వర్ష సూచనల ప్రభావం



## 'సుద్దపూస మాటలే వద్దు..'

హెచ్ సీయూ భూములపై కేటీఆర్ కు రఘునందన్ రావు కౌంటర్



# మోడీ పరివారం.. గాడ్సే పరివారం

**మొదటిపేజి తరువాయి**



ఉద్యోగాలు ఇస్తానని చెప్పారని, కానీ వాస్తవంగా దేశ యువత నిరుద్యోగంతో తల్లడిల్లుతుందని వ్యాఖ్యానించారు. ఆయన పాలనలో దేశానికి అభివృద్ధి కన్నా మోసం ఎక్కువగా జరిగిందని ఆరోపించారు.

రాహుల్ గాంధీతో కలిసి గాంధీ పరివారమంతా పనిచేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, నైతికత కోసం పోరాడే నాయకుడిగా రాహుల్ గాంధీని ఆదరించాలని కోరారు. కాగా మోడీ పరివారాన్ని గాడ్సే పరివారంగా అభివర్ణించి తీవ్ర విమర్శలు చేశారు.

తెలంగాణకు స్వాతంత్ర్యం రావడానికి వలభాయ్ పటేల్ పాత్ర ఎంతో గొప్పదని రేవంత్ గుర్తు చేశారు. అయితే, రాష్ట్ర ఏర్పాటు మాత్రం సోనియా గాంధీ ఆశయ ఫలమని తెలిపారు. బ్రిటిష్ వాళ్లు ఎలా దేశ సంపదను లూటీ చేశారో, అదే బాటలో బీజేపీ నాయకులు కూడా నడుస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజల ఆస్తులు ప్రైవేటు కార్పొరేట్‌లకు అప్పగిస్తున్నారని విమర్శించారు. వచ్చే రోజుల్లో దేశం మీద విపరీతంగా పెరుగుతున్న బీజేపీ చెరను తొలగించాలన్న బాధ్యత ప్రతి కార్యకర్త తీసుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ అడుగుపెట్టనివ్వకపోవడం తమ గెలుపు సూచిక అని పేర్కొన్నారు.

# ఢిల్లీ పార్టీలను నమ్మితే.. తెలంగాణ బతుకు సున్నా

- తెలివిలేని దద్దమ్మను సీఎం కుర్చీలో కూర్చోబెట్టారు
- కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రం ఆగమవుతున్నది
- అగ్రభాగాన ఉన్న రాష్ట్రం పాతాళానికి పోతున్నది
- టూరిస్టు పార్టీలను నమ్మితే విధ్వంసం జరుగుతున్నది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్ ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**

జీఎస్డీపీ, తలసరి వృద్ధి రేటులో తెలంగాణ అట్టడుగున నిలవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ వేసిన ఆర్థిక పునాదులను కాంగ్రెస్ సర్కార్ ధ్వంసం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. జీఎస్టీ వృద్ధిరేటు గుండు సున్నాగా నమోదు కావడంతో ఆయన ధ్వజమెత్తారు.

సన్నాసి ఢిల్లీ పార్టీలను నమ్మితే.. తెలంగాణ బతుకు సున్నా అని మరోసారి రుజువుచేసిన సందర్భమిది అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలివి లేని దద్దమ్మను గద్దెనెక్కిస్తారు.. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని ఆగం చేస్తారు.. కోట్లాది మంది జీవితాలతో చెలగాటమాడతారు అని కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు.

ఆర్థిక వృద్ధిలో అగ్రభాగాన ఉన్న రాష్ట్రాన్ని పాతాళానికి పడేసిన ఈ పాపం క్షమించరానిది. టూరిస్టు పార్టీలను నమ్మితే జరిగే విధ్వంసమిది.. విజన్ లేనోళ్ల చేతిలో రాష్ట్రాన్ని పెడితే జరిగే వినాశనమిది. నాటి పదేళ్ల దార్శనిక పాలనకు.. నేటి దగుల్బాజీ విధానాలకు మధ్య తేడాను నాలుగు కోట్ల సమాజం నిశితంగా గమనిస్తోంది. ఇక జీవితంలో ఈ ఢిల్లీ పార్టీలను తెలంగాణ నమ్మదు.. మళ్లీ ఎప్పటికీ మోసపోదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.



# సుద్దపూస మాటలే వద్దు..

**హెచ్ సీయూ భూములపై కేటీఆర్ కు రఘునందన్ రావు కౌంటర్**

**హైదరాబాద్ ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**

హెచ్ సీయూ భూములు తామే కాపాడినట్లు బీఆర్ఎస్ నేతలు సుద్దపూసలు మాట్లాడుతున్నారని కానీ అసలు తప్పు వాళ్లే చేశారని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. ఇవాళ హెచ్ సీయూ భూముల విషయంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నివాసంలో తెలంగాణ బీజేపీ ఎంపీలు సమావేశం అయ్యారు. ఈ మీటింగ్ కు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రఘునందన్ రావు, ఈటల రాజేందర్ తో పాటు హెచ్ సీయూ వీసీ జగదీశ్వర్ రావు హాజరయ్యారు. హెచ్ సీయూ భూములకు సంబంధించిన లీగల్ అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన రఘునందన్ రావు సెంట్రల్ యూనివర్సిటీతో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 534 ఎకరాలు తీసుకుంటూ అగ్రిమెంట్ చేసుకుందని దాంట్లో 397 ఎకరాలు మాత్రమే తిరిగి యూనివర్సిటీ పేరుమీదకు బదలాయించిందని మిగతా 137 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేయలేదన్నారు. అయితే యూనివర్సిటీకి ఇవ్వాల్సిన 134 ఎకరాలను కేసీఆర్ (KCR) టీఎన్జీవోలకు ఇచ్చారని అన్నారు. నిజంగా బీఆర్ఎస్ కు విద్యార్థులపై, యూనివర్సిటీపై ప్రేమ ఉంటే ఆరోజే ఆ 134 ఎకరాలను యూనివర్సిటీకి ఇవ్వాల్సింది ఇవ్వకుండా ఇప్పుడు ఆ తప్పును ఇతరుల మీదకు నెట్టే ప్రయత్నాలను బీఆర్ఎస్ చేస్తోందని మండిపడ్డారు. టీఎన్జీవోలకోసం భూమి ఇచ్చి ఇక్కడ రోడ్డు వేస్తే దానిపై యూనివర్సిటీ కోర్టుకు వెళ్తే కేసు ఓడిపోయారు. దీనిపై సుప్రీంకోర్టులో కొట్లాడుతున్నారు.

**రేవంత్ రెడ్డి ఆ పని చేయాలి**

రేవంత్ రెడ్డి పాలన నిజంగా ఇందిరమ్మ రాజ్యమే అయితే, ఆయన నోటి వెంట వచ్చేవి సత్యాలే అయితే నాడు కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్ సీయూకు ఇచ్చిన 2,324 ఎకరాల భూమికి పెన్సింగ్ వేసి విద్యార్థులను కాపాడాలన్నారు. కేసులు ఎత్తివేశామని పైపైన నటించే కార్యక్రమాలు మానుకోవాలన్నారు. హెచ్ సీయూకు 2,185 ఎకరాల భూమి మాత్రమే ఉందని మిగతా 400 ఎకరాలు కూడా హెచ్ సీయూకు చెందినదే అని అయితే అది కోర్టు పరిధిలో ఉందని 2012లో నాటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రాశారన్నారు. ఇవాళ కోర్టు ఆ భూమి ప్రైవేట్ వ్యక్తులది కాదని కోర్టు తేల్చింది. అలాంటప్పుడు ఆ భూమి హెచ్ సీయూకు చెందిన భూమి అవుతుంది కదా అని రఘునందన్ రావు ప్రశ్నించారు. 2012లో కలెక్టర్ రాసినట్లుగా హెచ్ సీయూ భూములు ఏవో వాటిని యూనివర్సిటీకి ఇచ్చేస్తే ఈ పంచాయితే లేదన్నారు. ఈ భూముల వెనుక కేటీఆర్ చెబుతున్న స్కామ్ వివరాలు బయటపెట్టనివ్వండి అప్పుడు మాట్లాడుదామన్నారు. తెలంగాణ బీజేపీ ఎంపీలు దేశం దాటి పారిపోవడం లేదన్నారు. హెచ్ సీయూ విద్యార్థులకు అండగా ఉంటామని ఇక్కడ చర్చించిన విషయాలను పార్టీ పెద్దల దృష్టికి తీసుకువెళ్తామన్నారు.



# దక్షిణాది రాష్ట్రాల్లో నాలుగు రోజులపాటు వర్షాలు..

- వాతావరణ పరిస్థితులపై ఐఎండీ కీలక అప్డేట్
- క్షిణ దేశంలోని పలు రాష్ట్రాల్లో వర్షా లు!
- గంటకు 40–50 కి.మీ వేగంతో గాలులు
- తెలుగు రాష్ట్రాల్లో ఈ వర్ష సూచనల ప్రభావం

**హైదరాబాద్ ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**



భారత వాతావరణ విభాగం తాజాగా వాతావరణ పరిస్థితులపై కీలక అప్‌డేట్‌ను విడుదల చేసింది. ఏప్రిల్ 9 (బుధవారం) నుంచి 12వ తేదీ వరకు దక్షిణ దేశంలోని పలు రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 40-50 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని, పలు ప్రాంతాల్లో పిడుగుపాటు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ వర్ష సూచనల ప్రభావం కోస్తాంధ్ర, యానాం, తెలంగాణ, కేరళ, మాహే, కర్ణాటక రాష్ట్రాల్లో కనిపించనున్నట్లు ఐఎండీ పేర్కొంది. సముద్ర తీర ప్రాంతాల్లో ఈదురుగాలులు, పిడుగుపాట్ల ప్రభావం ఉండే అవకాశముందని తెలిపింది.

**వడగాలులు, భారీ వర్షా లు**

ఇక గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లో వడగాలులు కొనసాగుతాయని ఐఎండీ అంచనా వేసింది. ఏప్రిల్ 9, 10తేదీల్లో అసోం, మేఘాలయలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండగా, ఏప్రిల్ 10న అరుణాచల్ ప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఈ రోజు నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో తేలికపాటి వర్షాలు పడొచ్చని వాతావరణ శాఖ తెలిపింది. అదే విధంగా, వాయవ్య భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఏప్రిల్ 10న వర్ష సూచనలు ఉన్నాయి. నైరుతి, ఆగ్నేయ దిశల్లో ఏర్పడిన అల్పపీడనం రాబోయే 24 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా వాయవ్యం, ఉత్తర దిశల వైపుగా కదిలే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. వర్షాలు, ఈదురుగాలులు, పిడుగుపాట్ల సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, అవసరమైన వేళల్లో మాత్రమే ప్రయాణాలు చేయాలని వాతావరణ శాఖ సూచించింది. అలాగే వ్యవసాయదారులు తమ పంటలను సంరక్షించేలా ముందు జాగ్రత్తలు తీసుకోవాలంటూ సూచించింది.

# తెలంగాణ నిధులు ఢిల్లీకి, నీళ్లు ఆంధ్రాకు..

- తెలంగాణ నీళ్లను చంద్రబాబు దొంగలించుకుని పోతున్నారు..
- రాష్ట్రంలో పరోక్షంగా చంద్రబాబు పాలన కొనసాగుతుంది..
- ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి నీళ్లపై పట్టింపు లేదు: మాజీమంత్రి జగదీష్ రెడ్డి

**హైదరాబాద్ ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**



తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో కృష్ణా గోదావరి జలాల్లో మనకున్న వాటాను పూర్తిగా వినియోగించుకున్నారని తెలిపారు. కానీ, ఇపుడు తెలంగాణ నీళ్లను దొంగలించుకుని పోతున్నారు అని ఆరోపించారు. చంద్రబాబు ఏపీ సీఎం అయ్యాక ఈ ధోరణి మరింత పెరిగిపోయింది.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి నీళ్లపై పట్టింపు లేదు అని పేర్కొన్నారు. నాగార్జున సాగర్ లో ములుగు సీఆర్ పీఎఫ్ బెటాలియన్ పోయి విశాఖ సీఆర్ పీఎఫ్ బెటాలియన్ వచ్చిందన్నారు.. ఇప్పుడు సాగర్ పూర్తిగా చంద్రబాబు చేతిలోకి వెళ్లిపోయింది.. కేసీఆర్ సీఎంగ ఉన్నాన్ని రోజులు సీఆర్ పీఎఫ్ బలగాలను సాగర్ కు రానివ్వలేదు అని బీఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి చెప్పుకొచ్చారు.

ఇక, సీఆర్ పీఎఫ్ కు సాగర్ ను అప్పజెప్పడం అంటే తెలంగాణ చేతి నుంచి ఆంధ్రా చేతికి ఆ ప్రాజెక్టును ఇవ్వడమే అని జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో పరోక్షంగా చంద్రబాబు పాలన సాగుతోంది.. చంద్రబాబు అంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు వణుకుతుందో అర్థం కావడం లేదు అన్నారు. వయా చంద్రబాబు ద్వారా ఈ ప్రభుత్వం మోడీకి దగ్గరైంది అన్నారు. లక్ష మందితో కేసీఆర్ సభ పెట్టబోయే సరికి కాంగ్రెస్ ప్రభుత్వం తోక ముడిచి కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించమని అసెంబ్లీలో తీర్మానం చేసింది అన్నారు. ఇక, మంత్రివర్గ విస్తరణ జరిగితే తన పదవికి ముప్పు ఉంటుందనే రేవంత్ రెడ్డే దాన్ని ఆపుతున్నారు.. ఎలాగూ కాంగ్రెస్ మళ్ళీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది లేదని ఆ పార్టీ వాళ్ళే చెబుతున్నారని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తెలిపారు.

# కేసీఆర్ ది సాగు భాష.. రేవంత్ రెడ్డిది చావు భాష

- తెలంగాణను కేసీఆర్ నిలబెట్టారు.. రేవంత్ రెడ్డి పడగొట్టారు
- మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారు
- రైతు బంధు, రుణమాఫీ విషయంలో రేవంత్ చెప్పేవన్నీ అబద్ధాలే..
- రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ అగ్రనాయకత్వం పట్టించుకోవడం లేదు: హరీష్ రావు

**హైదరాబాద్ ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**



సంగారెడ్డి జిల్లాలోని రుద్రారంలో గల గణేష్ గడ్డ ఆలయంలో మాజీ మంత్రి హరీష్ రావు పూజలు నిర్వహించారు. పటాన్ చెరు బీఆర్ఎస్ నేత ఆదర్శ్ రెడ్డి పాదయాత్రకు మద్దతుగా పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రమంతా కేసీఆర్ వైపు చూస్తోంది.. ఏడాది కాంగ్రెస్ పాలనలో పాలేవో.. నీళ్ళేవో ప్రజలకు తెలిసిపోయింది అని మండిపడ్డారు. ఆనాడు LRS ఫ్రీ అని చెప్పి.. ఇప్పుడు ముక్కు పిండి డబ్బులు వసూళ్లు చేస్తున్నారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి మాటలకు ఎక్కువ.. చేతలకు తక్కువ అని ఫైర్ అయ్యారు. ఇక, రైతు బంధు, రుణమాఫీ విషయంలో రేవంత్ రెడ్డి చెప్పేవి అన్ని అబద్ధాలే.. అసెంబ్లీలో సీఎం, డిప్యూటీ సీఎం భట్టిలకు రుణమాఫీపై సవాల్ విసిరితే ఉలుకులేదు, పలుకు లేదు అని హరీష్ రావు అన్నారు.

ఇక, కేసీఆర్ తెలంగాణను నిలబెడితే.. రేవంత్ రెడ్డి పడగొట్టాడు అని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. దేశ సగటులో జీఎస్టీ తగ్గిందంటే దానికి కారణం రేవంత్ రెడ్డే.. కేసీఆర్ చెట్లు పెడితే...రేవంత్ రెడ్డి నరుకుతా అంటాడు.. ఇక, హైడ్రాతో పేదల ఇల్లు కూల్చాడు.. కేసీఆర్ ది సాగు బాషా అయితే రేవంత్ రెడ్డిది చావు బాషా అని మండిపడ్డాడు. రేవంత్ రెడ్డి పని ఢిల్లీలో కూడా అయిపోయింది.. బీసీల ధర్నాకు ఢిల్లీలోనే ఉన్న రాహుల్ గాంధీ ధర్నాకు రాలేదు.. రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ అగ్రనాయకత్వం పట్టించుకోవడం లేదని తేల్చి చెప్పాడు. HCU విద్యార్థులపై అక్రమ కేసులు పెట్టిన రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. HCUలో అడవులు నరికిన రేవంత్ రెడ్డికి మూగ జీవాల ఉసురు తగులుతుంది అని హరీష్ రావు శాపనార్థాలు పెట్టాడు.

అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట మంత్రులు కూడా వినడం లేదు అని బీఆర్ఎస్ నేత హరీష్ రావు ఆరోపించారు. రేవంత్ పాలన అంతా సగం సగం.. ఆగం ఆగం ఉందన్నారు. దేవుడినే మోసం చేసిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బంగారు పళ్లెంలో పెట్టి తెలంగాణ రేవంత్ రెడ్డి చేతికి ఇస్తే అంత ఆగం చేస్తున్నాడు.. ఏడాదిలోనే లక్ష 50 వేల కోట్ల రూపాయల అప్పు చేశాడు.. రేవంత్ రెడ్డి వచ్చాక కేసీఆర్ కట్టిన ఫ్లై ఓవర్లకు రంగులు మాత్రం వేస్తున్నారు.. 10 ఏళ్లు దేశం మొత్తం తెలంగాణ వైపు చూసింది.. మళ్ళీ బీఆర్ఎస్ రావాలి, కేసీఆర్ కావాలి అని ప్రజలు కోరుకుంటున్నారు.. ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎప్పుడు ఎన్నికలు వచ్చిన 10కి 10 సీట్లు గెలిచి కేసీఆర్ కి గిఫ్ట్ ఇవ్వాలని హరీష్ రావు పిలుపునిచ్చారు.

# హెచ్ సీయూ భూముల వివాదం.. విచారణకు బీఆర్ఎస్ నేతలు

- కంచె గచ్చిబౌలి భూముల వివాదం..
- గచ్చిబౌలి పీఎస్ లో విచారణకు హాజరైన బీఆర్ఎస్ నేతలు..
- మన్నెక్రిశాంక్,కొణతం దిలీప్ ను ప్రశ్నించనున్న పోలీసులు..

**హైదరాబాద్ ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్ నగరంలోని కంచె గచ్చిబౌలి భూముల వివాదంపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లలో విచారణకు బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్, కొణతం దిలీప్ హాజరయ్యారు. ఈసందర్భంగా హెచ్ సీయూ భూముల విషయంలో తప్పుడు పోస్టులు పోస్ట్ చెయ్యడంతో పోలీసులు కేసులు నమోదు చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఉపయోగించి ఫేక్ వీడియోలు ప్రచారం చేశారని గచ్చిబౌలి పోలీసులు నోటీసులు ఇచ్చారు. అయితే, హెచ్ సీయూ భూముల వివాదంపై అటవీ శాఖ అధికారులు, కాంగ్రెస్ నేతలు, ఎన్ఎస్ యూఐ నేతలు ఫిర్యాదు చేయడంతో గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇక, మూడు రోజుల విచారణలో భాగంగా మొదటి రోజు విచారణకు బీఆర్ఎస్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్, కొణతం దిలీప్ వెళ్లారు. ఈ విచారణలో భూముల వివాదంపై సుదీర్ఘంగా విచారణ జరపనున్నారు.



# నన్ను చంపినా.. వక్ఫ్ చట్టం అమలు చేయను

- బెంగాల్‌లో వక్ఫ్ చట్టం అమలు చేయం
- మైనార్టీలకు అండగా ఉంటానన్న మమత
- వచ్చే ఏడాది బెంగాల్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు

**పశ్చిమ బెంగాల్ ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**



పశ్చిమ బెంగాల్‌లో ఎట్టి పరిస్థితుల్లో వక్ఫ్ చట్టం అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తేల్చి చెప్పారు. వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చిన దగ్గర నుంచి ముర్షిదాబాద్‌లో పెద్ద ఎత్తున అల్లర్లు జరుగుతున్నాయి. నిరసనకారులు రాళ్లు రువ్వి.. పోలీస్ వాహనాలు తగలబెట్టారు. తాజాగా ఇదే అంశంపై జైన సమాజం నిర్వహించిన విశ్వ నవకార్ మహామంత్ర దివస్‌లో మమత పాల్గొని మాట్లాడారు.

మతం ప్రాతిపదికన బెంగాల్‌ను విభజించడానికి ప్రయత్నిస్తున్నారని.. ఎట్టి పరిస్థితుల్లో దాన్ని అనుమతించబోనని మమత తేల్చి చెప్పారు. తనను చంపినా పర్వాలేదు.. కానీ ఐక్యతను మాత్రం దెబ్బతియ్యనని చెప్పుకొచ్చారు. ముస్లింలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకం ఉంచాలన్నారు. వక్ఫ్ చట్టం అమలు కాకుండా.. ముస్లింలను రక్షించే బాధ్యత తనదేనన్నారు.

చాలా మంది తనను అన్ని మతాల ప్రదేశాలను ఎందుకు సందర్శిస్తారని అడుగుతారని.. అలాంటి వారికి ఏం చెబుతానంటే.. జీవితాంతం సందర్శిస్తూనే ఉంటానని చెబుతానన్నారు. తనను కాల్చి చెంపినా.. ఐక్యత నుంచి వేరు చేయలేరన్నారు. బెంగాల్‌లో విభజనకు తావుండదని మమత తేల్చి చెప్పారు.

వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చిన దగ్గర నుంచి ఏప్రిల్ 8 నుంచి అల్లర్లు జరుగుతున్నాయి. పోలీస్ వాహనాలు తగలబెట్టారు. రాళ్లు రువ్వారు. బెంగాల్ జనాభాలో ముస్లింలు దాదాపు 30 శాతం ఉన్నారు. వీళ్లంతా తృణమూల్ కాంగ్రెస్‌కు ప్రధాన ఓటు బ్యాంకుగా ఉన్నారు. వచ్చే ఏడాది రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మైనార్టీలకు అండగా ఉంటానని మమత హామీ ఇచ్చారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..

- మాజీ ఐపీఎస్ పాస్ పోర్టు రద్దు
- మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు పాస్ పోర్టు రద్దు చేసిన కేంద్రం..
- ఇప్పటికే రెడ్ కార్నర్ నోటీస్ ప్రక్రియ మొదలైనట్లు సిటీ పోలీసులకు సీబీఐ సమాచారం..

**హైదరాబాద్ ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. కీలక సూత్రధారి అయినటు వంటి మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావుకి కేంద్ర ప్రభుత్వం బిగ్ షాక్ ఇచ్చింది. ప్రభాకర్ రావు పాస్ పోర్ట్ రద్దు చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ప్రభాకర్ రావు పాస్ పోర్ట్ రద్దు అయినట్లు సిటీ పోలీస్ కి కేంద్ర సర్కార్ నుంచి సమాచారం వచ్చినట్లు తెలుస్తుంది. కాగా, ఇప్పటికే రెడ్ కార్నర్ నోటీసు ప్రక్రియ మొదలైనట్లు సిటీ పోలీస్ కి సీబీఐ అధికారులు సమాచారం ఇచ్చారు. అయితే, వైద్య చికిత్స కోసం అమెరికాకు వెళ్లి అక్కడే ప్రభాకర్ రావు ఉండి పోయారు.

అయితే, గత ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ బ్యూరో చీఫ్ గా విధులు నిర్వహించిన మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు.. పలువురు రాజకీయ నాయకులకు సంబంధించిన ఫోన్స్ ట్రాప్ చేసి వారి వ్యక్తిగత సంభాషణ దొంగలించినట్లు తేలింది. ఇక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో విచారణ చేయగా.. అసలు విషయం బయటకు రావడంతో.. మాజీ ఐపీఎస్ ప్రభాకర్ రావు వైద్య చికిత్స కోసమని అమెరికాకు వెళ్లి ఇప్పటి వరకు తిరిగి రాలేదు.





# విద్యావేత్త, బిఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ జె సి కృష్ణకు టిడబ్ల్యూజేఎఫ్ నేతల బృందం పరామర్శ..

**ఆరోగ్య, సర్జరీ అంశాలను తెలుసుకున్న ఫెడరేషన్ నేతలు.**

**ఖమ్మం ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**ప్రముఖ ఎస్ బి ఐ టి, ఆర్జెసి విద్యాసంస్థల అధినేత, విద్యావేత్త బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్జేసి కృష్ణ గత కొంత కాలంగా స్వల్ప అనారోగ్యానికి గురి అయ్యారు. ఈమేరకు ఇటీవల హైదరాబాద్ లోనీ ఒక కార్పోరేట్ వైద్యశాలలో సర్జరీ చేయించుకున్న ఆర్జె సి కృష్ణ ను బుధవారం టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ నేతలు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస రెడ్డి సీనియర్ జర్నలిస్ట్, సీనియర్ జిల్లా నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, కూరుకుల గోపి, సీవీఆర్ శ్రీనివాస్, ఎగినాటి మాధవ్ చౌదరి, జర్నలిస్ట్ టీవీ నాగేందర్ రెడ్డి, మానుకొండ రవి కిషోర్, షేక్ జానీ పాషా, యాకేష్ లు ఖమ్మంలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆర్జెసి కృష్ణ... వైద్యుల సలహాలతో విశ్రాంతి తీసుకుంటున్న ఆర్ జె సి కృష్ణను ఫెడరేషన్ నేతలు ఆరోగ్య సమాచారాలతో పాటు సర్జరీ చేయించుకున్న వైద్య అంశాల పట్ల ఆయనతో చర్చించారు. అనంతరం వైద్యుల సలహా మేరకు సమయానికి మాత్రలు వేసుకుంటూ తిరిగి ఆరోగ్యవంతంగా తమ విద్యాసంస్థల విధులను నిర్వహిస్తూ.. విద్యార్థుల భవిష్యత్ కు నిలయమైన విద్యాసంస్థలను గాడిలో పెడుతూ... విద్యార్థుల భవిష్యత్తుకు బాసటగా నిలవాలని వారు ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్ రషీద్, ఫెడరేషన్ నేతలు సుభాన్ , గరిడేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

- పెంచిన గ్యాస్ ధరలతో పేదవాడి బ్రతుకు బారంగా మారింది.
- అధిక ధరలతో పేదవాడి నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం
- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమగుల జంగయ్య.




**చేవెళ్ల ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చినా గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని బుధవారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో నియోజకవర్గ మహించార్జి కె రామస్వామి అధ్యక్షతన ర్యాలీ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశంలో పేదవాడి బతుకు ఆగమ్య గోచరంగా మారిందని అంతర్జాతీయ మార్కెట్లో కురుడాయలు ధరలు తగ్గుతూ ఉంటే భారతదేశంలో మాత్రం డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని పేదవాడు రచకు భారంగా మారిపోయేదని ఆవేదన వ్యక్తం చేశారు రోజురోజుకు ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోతుంది. అని కేంద్ర ప్రభుత్వం మాత్రమే పెట్టుబడి దాని వర్గానికి కొమ్ముకొస్తూ పేద ప్రజల కష్టాలు గాలికి వదిలేస్తే చోద్యం చూస్తుందని పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం స్విచ్ బ్యాంకుల్లో ఉన్న నల్ల ధనాన్ని తీసుకువచ్చి ప్రతి పౌరుడి ఖాతాలో 15 లక్షల రూపాయలు వేస్తాను అని చెప్పిన హామీని మూడవ సారి అధికారంలోకి వచ్చిన అమలు చేయకపోవడం విదురంగా ఉంది అని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్ శంకర్ పల్లి మండల కార్యదర్శి సుధీర్ షాబాద్ మండల కార్యదర్శి నక్క జంగయ్య బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య ఎన్ఎఫ్ఐ డబ్బులు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల శివ లలితా సుగుణమ్మ పెంటయ్య శ్రీకాంత్ యాదగిరి బాబురావు తదితరులు పాల్గొన్నారు.



## రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**పాలమాకుల పిఎసిఎస్సి చైర్మన్ మహిపాల్ రెడ్డి**

**నంగునూరు ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం జెపి తండా గ్రామం లో పాలమకుల పిఎసిఎస్సి ఆధ్వర్యంలో.. వడ్ల కొనుగోలు సెంటర్ ను ప్రారంభించడం జరిగింది చైర్మన్ ఎల్లంకి మైపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ సహకార సంఘం నిర్వహించిన కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యాన్ని అమ్ముకోవాలని దళారుల బారిన పడకుండదని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ భూక్య బిక్షపతి నాయక్ సి ఓ రాజేందర్ ఉప సర్పంచ్ ఆంజనేయులు మాజీ వార్డు మెంబర్లు భాస్కర్ హమాలి సంఘం అధ్యక్షుడు యాదగిరి బాలయ్య నర్సింలు యాదగిరి రాజు నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన రెండు రోజుల అంతర్జాతీయ వర్క్‌షాప్

**ఏలూరు జిల్లా ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):** చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆరోగ్యవంతమైన రేపటి యువత కోసం అంతర్జాతీయ వర్క్‌షాప్ విజయవంతంగా ముగిసింది చింతలపూడి, ఏప్రిల్ 8 ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏప్రిల్ 7, 8 తేదీలలో ఆరోగ్యవంతమైన రేపటి యువత కోసం అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ వర్క్‌షాప్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని హైబ్రిడ్ మోడ్‌లో నిర్వహించగా, దేశీయ మరియు అంతర్జాతీయ స్థాయి నిపుణులు, వైద్యులు, విద్యావేత్తలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. శ్రీనివాస రావు ప్రారంభించారు. ప్రారంభ సభలో ఆయన యువత ఆరోగ్య సమస్యలపై అవగాహ పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. వర్క్‌షాప్ కన్వీనర్ మరియు ఐక్యూఏసిడైరెక్టర్ డా. సయ్యద్ మిర్ హసీమ్ ఈ కార్యక్రమం లక్ష్యాలను వివరించారు. వర్క్‌షాప్ విజయవంతంగా సాగేందుకు లెఫ్టినెంట్ జి. జె. మౌనికా, ఓర్గనైజింగ్ సెక్రటరీగా ప్రముఖ పాత్ర పోషించారు. డా. బి. సరస్వతి కోకన్వీనర్‌గా మరియు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్. జే. కె. నరేంద్ర కుమార్ కీలకంగా సమన్వయ కర్తలుగా వ్యవహరించారు. రెండు రోజుల పాటు పది సాంకేతిక సెషన్లలో మానసిక ఆరోగ్యం, భావోద్వేగ మేధస్సు, మత్తు పదార్థాల దుర్వినియోగ నివారణ, జీవనశైలి వ్యాధులు, మాసిక ధర్మ సంబంధిత పరిశుభ్రత, శారీరక ఆరోగ్యం, డిజిటల్ ఆరోగ్య సేవలు, పోషకాహారం, ఆరోగ్య విద్య, సమగ్ర ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై చర్చలు జరిగాయి. అన్ని సెషన్లను విన్నీ తేజా గారు శ్రద్ధతో నిర్వహించి ప్రశంసలందుకున్నారు. దేశవిదేశాల నిపుణులు తమ విలువైన అభిప్రాయాలు మరియు సూచనలు పంచుకున్నారు. 500 మందికి పైగా విద్యార్థులు, పరిశోధకులు మరియు అధ్యాపకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ముగింపు సమావేశమునకు చింతలపూడి శాసన సభ్యులు సొంగ రోషన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కళాశాల నిర్వహించిన ఈ అన్వయ కార్యక్రమాన్ని అభినందించారు. ఉప ప్రిన్సిపాల్ ఎన్. జే. కె. నరేంద్ర కుమార్ వర్క్‌షాప్ విజయంపై తన స్పందన తెలియజేశారు. రెండు రోజుల ముగింపు సమావేశనకు డా బి లవ కుశ వీడ్కోలు తెలియ చేసారు ఈ వర్క్‌షాప్‌లో యువతలో ఆరోగ్య అవగాహన పెంపొందించటం, మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వటం, నివారణాత్మక ఆరోగ్య విధానాలు ప్రోత్సహించటం వంటి తీర్మానాలు ఆమోదించబడ్డాయి. కార్యక్రమంలో పాల్గొన్నవారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు ఇవ్వబడినాయి.






# పోలీసులపై వైయస్ జగన్ అనుచిత వ్యాఖ్యలు

**గాజువాక పోలీస్ స్టేషన్లో సిఐ పార్థసారథికి ఫిర్యాదు చేసిన తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**

**గాజువాక, ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**పోలీసులను బట్టలు ఊడదీసి కొడతానని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యానించడం శోచనీయమని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. అతడిని తక్షణమే అరెస్టు చేసి చట్టప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలోనే బుధవారం ఉదయం ఆయన గాజువాక పోలీస్ స్టేషన్ సిఐ పార్థసారథికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బి.వి.రామ్ మీడియాతో మాట్లాడుతూ.. నిరంతరం చట్టాన్ని పరిరక్షించే పోలీసుల స్థాయిని తగ్గించేలా, ప్రజలలో చులకన భావం కలిగించే విధంగా వ్యాఖ్యలు చేయడం ఎంత మాత్రం క్షమించే విషయం కాదన్నారు. సత్య సాయి జిల్లా రాప్తాడులో మంగళవారం.. వైయస్ జగన్ పర్యటించిన నేపథ్యంలో పోలీసులను బట్టలూడదీసి కొడతానంటూ ఈ వ్యాఖ్యలు చేశారన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ పనిచేసినప్పుడు ఒకవైపు అరాచక పాలన కొనసాగిస్తూనే.. పోలీసులపై విపరీతమైన ఒత్తిడి తీసుకువచ్చే వారన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వ పాలనలో పోలీసులు చట్ట ప్రకారం విధులను నిర్వహిస్తుంటే వైయస్ జగన్ తట్టుకోలేకపోతున్నారన్నారు. పోలీసులకు కూడా మనోభావాలు ఉంటాయని, కుటుంబాలు ఉంటాయనే విషయాన్ని వైయస్ జగన్ మరిచిపోయి ఇష్టానుసారంగా మాట్లాడడం ఎంత మాత్రం తగదన్నారు. ఒకవేళ పోలీసులు తమ విధులను బహిష్కరిస్తే.. శాంతిభద్రతల పరిస్థితి ఎలా ఉంటుందో వైయస్ జగన్ సమాధానం చెప్పాలన్నారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ జగన్ ఇటువంటి వ్యాఖ్యలు చేయడం పట్ల పోలీసులు తమ ఆవేదనను చెప్పుకోలేక పోయినా.. వారు ఎంత మదన పడుతున్నారో ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాల్సి ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే వైయస్ జగన్మోహన్ రెడ్డిపై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని తెలుగు శక్తి డిమాండ్ చేస్తోందన్నారు. అనంతరం గాజువాక సిఐ పార్థసారథి సాలువతో సత్కరించి పోలీసులపై తనకున్న గౌరవం తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ చాటుకున్నారు. కంప్లైంట్ ఇచ్చిన వారిలో వడ్లమూడి పూర్ణచంద్రరావు, బొల్లినేని వెంకటేశ్వరరావు, ఈ. సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# షాకింగ్ న్యూస్ వారందరి రేషన్ కార్డులు రద్దు

- చిన్నారులకు జారీ చేసిన రేషన్ కార్డులు రద్దు
- తాజాగా ప్రభుత్వం తీసున్న నిర్ణయం
- రేషన్ ఎందుకు పంపిణీ చేయడం లేదని తల్లిదండ్రుల ప్రశ్నలు


**హైదరాబాద్ ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**తెలంగాణలో కొత్త ప్రభుత్వం కొలువుదీరాక ఏళ్ల తరబడి నుంచి అపరిష్కృతంగా ఉన్న కొత్త రేషన్ కార్డుల మంజూరీకి తెరలేపింది. అయితే కొత్త కార్డుల మంజూరులో చోటుచేసుకున్న తప్పిదాలు లబ్ధిదారులకు సమస్యలు తెచ్చిపెట్టాయి. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ రెండేళ్ల చిన్నారులకు రేషన్ కార్డులు మంజూరు చేస్తూ కోటా కూడా ఇచ్చింది. అయితే ఎలా పంపిణీ చేయాలో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. మహబూబ్‌నగర్ జిల్లాలోని 255 గ్రామ పంచాయతీలు, నాలుగు పురాల పరిధిలో ఇదే తీరు. పౌరసరఫరాల శాఖ అధికారులు చిన్నారులకు రేషన్ పంపిణీ చేయొద్దంటూ డీలర్లకు ఆదేశాలు జారీ చేయడంతో పంపిణీలో గందరగోళం నెలకొంది. చిన్నారుల జారీ చేసిన రేషన్ కార్డులను రద్దు చేస్తూ ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. పిల్లల పేర్లను తల్లిదండ్రుల కార్డులో నమోదు చేసేలా పౌరసరఫరాల శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. దీంతో మార్చిలో చిన్నారులకు మంజూరు చేసిన ఆహార భద్రత కార్డులు ఏప్రిల్‌లో పనిచేయడం లేదు. అప్పుడు రేషన్ పంపిణీ చేసి ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

**వీరందరి కార్డుల రద్దు**

మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా 335 రేషన్ దుకాణాల పరిధిలో 12,487 కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేసింది. అందులో సుమారు 1,305 మంది చిన్నారులకు ఆహార భద్రత కార్డులను జారీ చేసింది. తాజాగా ప్రభుత్వం నిర్ణయింతో వాటిని రద్దు చేశారు. 2014 నుంచి రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు పరిశీలించి కొత్త కార్డులు జారీ చేశారు. చిన్నారుల కార్డులకు సంబంధించి గ్రామాల్లో అవగాహన కల్పించారు. చిన్నారి పేరును తమ కార్డులో జతచేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోవాలని తల్లిదండ్రులకు తెలిపారు. దీంతో చాలా మంది దరఖాస్తు చేసుకున్నారు. మరికొందరు దరఖాస్తు చేసుకోకపోయినా పిల్లల పేర్లు నమోదు చేశారు. ఇలాంటి వారు ఇంకా మిగిలి ఉంటే పిల్లల పేర్లు చేర్చుతూ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

**తీవ్ర వ్యతిరేకత**

పిల్లల పేర్లను తమ రేషన్ కార్డులో జతపరచాలని తల్లిదండ్రులు దరఖాస్తు చేసుకుంటే, ఏకంగా పిల్లల పేరుమీద కొత్త కార్డులు జారీ చేశారు. రేషన్ పంపిణీ చేయాలన్నా తల్లిదండ్రులు ఉండాల్సిందే. అది నిరుపయోగమని లబ్ధిదారుల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీనిపై స్పందించిన ప్రభుత్వం వెంటనే వాటిని పిల్లలకు ఇచ్చిన రేషన్ కార్డులను రద్దు చేసింది. జాబితా ఎంపిక ప్రక్రియలో నెలకొన్న లోపాల కారణంగా ఇలాంటివి చోటు చేసుకున్నాయి. క్షేత్రస్థాయిలో సర్వేచేసి వివరాలు సేకరించి జాబితా రూపొందిస్తే ఇలా అయ్యేది కాదని పలువురు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు.




# కళ్యాణం... కమనీయం..!

- కన్నుల పండువగా శ్రీ ఉమామహేశ్వర స్వాముల కల్యాణోత్సవం
- ప్రారంభమైన శ్రీ మహమ్మాయిదేవి బ్రహ్మోత్సవాలు
- మొదటి రోజే పెద్ద సంఖ్యలో కళ్యాణ వేడుకకు హాజరైన భక్తులు
- భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు
- పట్టువస్త్రాలు సమర్పించిన శ్రీ మహమ్మాయి దేవాలయ బ్రహ్మోత్సవ నిర్వాహకులు

**సుల్తానాబాద్, ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**భారతదేశంలో ఉన్న పురాతన దేవాలయాల్లోనే రెండవ దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ మహమ్మాయిదేవి బ్రహ్మోత్సవాలలో భాగంగా సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల గ్రామంలో గల శ్రీ మహమ్మాయి దేవాలయంలో మంగళవారం సాయంత్రం శ్రీ ఉమామహేశ్వర స్వాముల కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలు మంగళవారం రోజున ప్రారంభం కావడంతో, సాయంత్రం జరిగిన ఈ కళ్యాణ వేడుకకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మొదటగా శ్రీ మహమ్మాయిదేవి సుప్రభాతం, ఉత్సవమూర్తులకు పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు, హోమాలు, అగ్ని ప్రతిష్ట, మహా నివేదనలు, మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ మొదలగు కార్యక్రమాలు చేపట్టారు. శ్రీ ఉమామహేశ్వర స్వాముల కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవ నిర్వాహకుల ఆధ్వర్యంలో కళ్యాణ వేదిక ఏర్పాటు చేయగా వేదపండితులు, అర్చకుల మంత్రోచ్ఛరణాలు, మేళ తాళాల నడుమ శుభలగ్న సుముహూర్తంలో సాయంత్రం 6:45 గంటలకు కళ్యాణాన్ని వైభవంగా జరిపారు. శ్రీ మహమ్మాయి దేవాలయ నిర్మానితులు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు, బ్రహ్మోత్సవ నిర్వాహకులందరూ శ్రీ ఉమామహేశ్వర స్వాముల వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కాగా, కళ్యాణ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో దేవాలయానికి తరలివచ్చిన భక్తులు, శ్రీ ఉమామహేశ్వర స్వాముల కళ్యాణ అనంతరం మొక్కులు చెల్లించుకొని, అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ బ్రహ్మోత్సవాలకు సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేకమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. అనంతరం శ్రీ మహమ్మాయి దేవాలయ వ్యవస్థాపకులు, నిర్మాణీతులు దేవరకొండ వెంకటనర్సయ్యముని మనవడు కట్ట సాయి చరణ్ మంగళవారం సాయంత్రం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ బ్రహ్మోత్సవ నిర్వాహకులు దేవరకొండ కృష్ణమాచారి, రాధాకృష్ణమాచారి, శ్రీధరాచారి, ఈశ్వరచారి, కట్ట రాజానందం, కట్ట రాజబ్రహ్మం, ప్రసాద్, రాజబ్రహ్మం చారి మరియు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 90 ఏళ్ల అమ్మను నడిరోడ్డుపై వదిలేసిన ఐదుగురు కుమారులు ఆదరించిన అధికారులు

**గత 10 రోజుల నుంచి తనవారి కోసం ఎదురుచూస్తున్న వృద్ధురాలు స్పందించిన అధికారులు.**

**సికింద్రాబాద్ ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**నవమాసాలు మోసి కనిపెంచిన కన్న బిడ్డలు తల్లిదండ్రులపై కర్కశంగా వ్యవహరిస్తున్నారు. కంటిపాపల వలె చూసుకున్న కుమారులు వృద్ధాప్యంలోకి వచ్చిన తల్లిదండ్రుల బాధ్యత విస్మరిస్తున్నారు. ఇంటి నుంచి గెంటేస్తున్నారు. రోడ్డు పక్కన వదిలేసి వెళ్లిపోతున్నారు. ముడతలు పడిన చర్మంతో ఎముకల గూడుగా మారిన ఓ 90 సంవత్సరాల వృద్ధురాలు సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రి ఆవరణలో వచ్చీపోయే వారందరిని పలకరిస్తోంది. ఆ వృద్ధురాలి మనసులో మెదులుతున్న కన్నబిడ్డలు కళ్ల ఎదుట కనిపిస్తారేమోనని ఆశగా గమనిస్తోంది. తనవారి మాటలు అయినా వినిపిస్తాయేమోనని అడుగులు పడుతున్న వైపు చెవులను రిక్కిస్తోంది. అయినా, గత 10 రోజులుగా ఆమెకు నిరాశే ఎదురవుతోంది. మంగళవారం ఆమెను గమనించి దగ్గరకు వెళ్లి విషయం ఆరా తీయగా తన పేరు కాశమ్మ అని, తమది సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ అని తెలిపారు. తనకు ఐదుగురు కొడుకులున్నరని చెప్పారు. ఎందుకో తెల్వదు తన మనుమడు ఈడ వదిలేసిండని, ఎంతకూ తిరిగొస్తలేడని, తనను పుట్టించిన ఆ దేవుడైనా పిలుస్తలేడని తడబడుతూ ఒక్కో మాటను కష్టంగా పలికారు. ఆమె కష్టాన్ని చూసి చలించి స్థానికురాలు ఒకరు భోజనం, నీళ్లు అందించారు. ఈ తల్లి కన్నపిల్లలు ఎక్కడ ఉన్నా వచ్చి తీసుకెళితే బాగుండని స్థానికులు కోరారు. ఈ ఘటనపై ఈనాడులో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు కాశమ్మను గాంధీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వృద్ధురాలితో మాట్లాడారు. అనంతరం తాము ఉన్నామంటూ భరోసాను కల్పించారు. ఆమెను ఆదుకునేందుకు పలు స్వచ్ఛంద సంస్థలు సైతం ముందుకు వచ్చాయి. టీజీఎస్ఆర్టీసీ ఎండి సజ్జనార్ ఎక్స్ వేదికగా స్పందించారు.



# కొనుగోలు కేంద్రలను సద్వినియోగించుకోవాలి

**టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి**

**నంగునూరు ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**వడ్ల కొనుగోలు కేంద్రలను రైతులు వినియోగించుకోవాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి కోరారు. బుధవారం బద్దిపడగా గ్రామంలో పాలమాకుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు వినియోగించుకోవాలని కోరారు.రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తోందని అన్నారు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని పేర్కొన్నారు. సన్న రకం వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500 బోనస్ ప్రకటించిందన్నారు. కార్యక్రమంలో ఏస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు బొమ్మల యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పేట శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అచ్చిన సత్తయ్య, ఆవుల నాగరాజు, రమేష్,చేర్యాల బాలయ్య, శేఖర్ రెడ్డి, పిల్లి నర్సింలు,చాంద్ పాషా,పంగ శేఖర్ రెడ్డి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.




WWW.PRAJAKSHETRAM.IN

# ముదిగొండలో మా ఇంటి మణిదీపం

- ఆడపిల్లలను రక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంది - స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి
- సమాజంలో అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా మహిళలు రాణిస్తున్నారు: తహాశీల్దార్ సునీతా ఎలిజబెత్
- కలెక్టర్ ఆలోచన పట్ల గ్రామ ప్రజలు హర్షా తిరేఖాలు_

**ఖమ్మం,ఏప్రిల్ 09 (ప్రజాక్షేత్రం):**మా ఇంటి మణిదీపం కార్యక్రమం లో భాగంగా ఈరోజు ముదిగొండ గ్రానైట్ కాలనీ గ్రామం నందు ఇరుకు భవాని శ్రీకాంత్ లకు రెండో ఆడపిల్ల ఈ సంవత్సరం మార్చి 14న జన్మ నివ్వడంతో ఆడపిల్ల ఇంటికి వెలుగు, ఆడపిల్లల్ని రక్షించాలి, ఆడపిల్లని చదివించాలి అనే ఉద్దేశంతో ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశించిన ఈ కార్యక్రమం లో బాలిక తల్లిని,తండ్రిని,అత్త (నాయనమ్మ) లను ఘనంగా శాలువాలతో సత్కరించారు. పూలు పండ్లు ఇచ్చి చిన్నారికి ఆశీర్వచనం అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అందజేసిన ప్రశంసా పత్రాన్ని దివ్య దంపతులకు అందించారు.అనంతరం రేషన్ షాప్ నుండి ఇచ్చిన సన్నబియ్యంతో అధికారులు సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు,కుటుంబ సభ్యులు ఇంటిని అందంగా అలంకరించారు.ఆడపిల్లను పుట్టనిద్దాం ఆడపిల్లను పెరగనిద్దాం అనే నినాదాలతో ముగ్గులు వేసి అధికారులకు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధికారిని మండల స్పెషల్ ఆఫీసర్ విజయ లక్ష్మి,తహసిల్దార్ సునీతా ఎలిజబెత్, ఎంపీడీఓ శ్రీధర్ స్వామి,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుణ దేవి ఏసీడిపిఓ జీ.శారదా శాంతి, సూపర్వైజర్



ఉమా రాణి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్ల పుట్టిన ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ శాలువాలతో సత్కరించాలన్న జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.సమాజానికి ఆడపిల్ల ఆవశ్యకత ఎలాంటిదో వివరించారు. ఆడపిల్లలను రక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.తద్వారా నేడు సమాజంలో అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా మహిళలు రాణిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ ఆలోచన పట్ల గ్రామ ప్రజలు హర్షాతిరేఖాలు వ్యక్తం చేశారు. వారి వెంట అంగన్వాడి టీచర్స్ పుష్పలత,పద్మ,విజయ కుమారి,చంద్రకళ,వినోద, పంచాయతీ కార్యదర్శి,హెల్త్ సూపర్వైజర్ లత,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


## మొగిలి పాక గ్రామంలో స్వపరిపాలన దినోత్సవం

**వలిగొండ,ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో బుధవారం రోజున స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు.విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యార్థులకు పాఠాలను బోధించారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలలో నిర్వహించడం వలన విద్యార్థులు సృజనాత్మకను పెంపొందించడంతోపాటు భవిష్యత్ దిశగా నిర్దేశం చేయవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి విద్యార్థులు అంగన్వాడీ టీచర్ ప్రేమలత,ఆయా సంతోష, మంజుల,విద్యార్థుల తల్లిదండ్రులు,ఎల్లమ్మ, మానస,కృష్ణ గీత,మమతా తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీది అభయ హస్తం కాదు
# భస్మాసుర హస్తంబిజెపి పార్టీ

**చండూర్,ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**మునుగోడు నియోజకవర్గం,చండూర్ మండలంలోని నేర్మట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అధికారం కోసం చేయూత పథకము ద్వారా పెన్షన్ ప్రతి నెలకు రూ 2000 నుండి రూ.4000 ఇస్తామని మరియు మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి గృహిణికి ప్రతి నెల రూ.2500 అందజేస్తామని ప్రజలకు శాసన సభ ఎన్నికల ముందు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని భారతీయ జనతా పార్టీ మండల పార్టీ తరుపున ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి,మండల నాయకులునారపాక మహేందర్,నందికొండ శ్రీ పాల్ రెడ్డి,దాసరి శంకర్,బండమీది వెంకన్న,నాగరాజు,గిరి తదితరులు పాల్గొన్నారు.



## కల్తీలకు పాల్పడుతున్న స్వీట్ హౌస్ లపై మున్సిపల్ అధికారుల కొరడా

**కల్తీలకు పాల్పడుతున్న స్వీట్ హౌస్ లకు భారీ జరిమానాలు**

**వికారాబాద్ ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**వికారాబాద్ మండల కేంద్రంలోని కల్తీలకు పాల్పడిన స్వీట్ హౌస్ హోటల్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లపై దాడులు. కల్తీలకు పాల్పడిన వారిపై 11,000 జరిమానా వికారాబాద్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ హెల్త్ సూపర్వైజర్ ఏసుదాస్. 9 కల్తీ నూనెలు ఆహార పదార్థాలు పిండి పదార్థాలు కలర్లు వినియోగించి తినుబండరాలు తయారు చేస్తున్న స్వీట్ హౌస్ లపై దాడులు నిర్వహించి భారీగా జరిమాణాలు విధించినట్లు వికారాబాద్ మున్సిపల్ ఇంచార్జ్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ హెల్త్ సూపర్వైజర్ ఏసుదాస్ తెలిపారు. బుధవారం వికారాబాద్ పట్టణంలోని స్వీట్ హాజులు పలు హోటళ్లపై దాడులు నిర్వహించి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఏసుదాసు మాట్లాడుతూ మిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సర్క్యులర్ తేదీ 26.03.2025 ప్రకారం వికారాబాద్ పట్టణంలోని పలు హోటల్స్ బేకరీలలోని తిను బండరాలను మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆహారం కల్తీ జరిగితే సహించేది లేదని కల్తీ ఆహారం అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వికారాబాద్ పట్టణంలోని బాలాజీ తారాచంద్ స్వీట్ హౌస్ కు 3000, శంకర్‌లాల్ స్వీట్ హౌస్ కు రూ.2500 గణేష్ స్వీట్ హౌస్ కు 500 చార్మినార్ టీ ప్యాలెస్ కు 500 శ్రీ బేకర్స్ కు 2500 శ్రీ బాలాజీ శ్రావణ్ కుమార్ కు 2000 కు జరిమానాలు విధించినట్లు తెలిపారు. మొత్తం రూ.11,000 జరిమానా విధించడం జరిగిందని అన్నారు. మంచి ఆయిల్ వాడి వంటలు వండాలని ప్రమాదకరమైన ఆహార పదార్థాల కలర్స్ వాడొద్దని ఐఎస్ఐ ముద్ర ఉన్న వాటర్ బాటిల్స్ మాత్రమే హోటల్స్ లో అమ్మాలని సూచించడం జరిగిందన్నారు. ఎవ్వరు కూడా ప్లాస్టిక్ కవర్లు వినియోగించరాదని అమ్మవద్దని తెలియజేసారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ ఏసుదాసు ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ జవాన్లు శంకర్, వినోద్ కుమార్ చెన్నయ్య, రాజు ఆశయ్య సిబ్బంది జనార్దన్ తదితరులు ఉన్నారు.



## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఉబేదుల్ల కొత్వాల్ ను కలిసిన తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు

**నారాయణపురం,ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**తుర్క కాశ కార్మిక సంక్షేమ సంఘం అనేది అన్ని రంగాల్లో వెనుకబడిన తుర్క కాశ వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ఒక సంఘం.తుర్క కాశ కార్మికుల హక్కుల కోసం పోరాటమే వారి ధ్యేయంగా పని చేస్తుంది అని తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్ అన్నారు. ఈరోజు హైదారాబాద్ హజ్ హౌస్ లో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఉబేదుల్లా కొత్వాల్ మరియు ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ నీ తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడేసాబ్ ఆధ్వర్యంలో తెలంగాణ లోని అన్ని జిల్లా కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో తుర్క కాశ (పత్తర్ పోడ్) లు గా పిలువబడే కార్మికుల సమస్యలు వారు పడే కష్టాల గురించి వివరించారు.ఎండ వేడికి తట్టుకొని బండలు కొట్టుకుంటూ జీవన విధానాన్ని కొనసాగిస్తూ బండలు కొట్టే సమయంలో చేతులు,కాళ్ళు విరిగి తీవ్ర గాయాల పాలైన కుటుంబ పోషణ కోసం వేరే దారి లేక అల్లాడుతు కుటుంబాన్ని పోషిస్తున్నారు అని భావోద్వేగానికి గురై వారి కష్టాలను చూసి వారికి తగిన న్యాయం చేయాలని ఆయన అన్నారు.వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మా కార్మికుల సమస్యలు తీసుకెళ్లి మా సమస్యలకు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలి అని అలాగే తుర్క కాశ కార్మికుల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి అని విజ్ఞప్తి చేశారు.తుర్క కాశ కార్మికుల సమస్యలు విన్న తర్వాత తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఉబేదుల్లా కొత్వాల్,ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ మాట్లాడుతూ తుర్క కాశ కార్మికుల అభివృద్ధి సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంచార జాతుల కార్మికుల కోసం 5 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది వారు తెలిపారు.ఈ నిధులతో రాష్ట్రంలోని తుర్క కాశ కార్మిక కుటుంబానికి మొదటి ప్రాధాన్యత గా అందచేసి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రభుత్వ ఆశయం అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తుర్క కాశ కార్మికులను మరింత ఆదరించి అక్కున చేర్చుకోటుంది అని కార్మిక జీవనమే సమాజహితంగా బతికిన కులాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భరోసా కల్పిస్తూ బాటలు వేస్తుందని తెలంగాణ ప్రభుత్వం అన్ని కులాలకు పెద్ద పీట వేసినట్టే తుర్క కాశ కార్మికులకు వారి ఆశలకు పెద్ద పీట వేస్తుదని రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తుర్క కాశ కార్మికుల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించి సమస్యలు పరిష్కారం అవుతుందని వారు అన్నారు. అనంతరం కార్మికుల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు ప్రభుతానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర తుర్క కాషా కార్మిక సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తుర్క కాశ రాష్ట్ర కమిటీ నాయకులు షేక్ కరీం,అన్ని జిల్లాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**వలిగొండ,ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండలంలో బోళ్ళ సుదర్శన్ ఆధ్వర్యంలో మండల సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిక్క కృష్ణ హాజరై, పార్టీ ఎదుర్కొన్న ఒడిదుడుకులు మోడీ నేతృత్వంలో వికాసిత్ భారత్ గా భారతదేశం అభివృద్ధి చెందుతుందని అదే విధంగా 10,11,12 తేదీలలో పార్టీ నిర్వహించ తలపెట్టిన,గావ్ చలోకార్యక్రమాన్ని మండలంలోని ప్రతి గ్రామములో విజయవంతం చేయాలని కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేయడం జరిగింది.ఆనాడు రామ మందిరం నిర్మాణ కోసం కరసేవ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు దంతూరి యాదయ్య,బంధారపు రాములు,దంతూరి లక్ష్మయ్యలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు బంధారు లింగస్వామి, రాచకొండ కృష్ణ ,పార్టీ కార్యక్రమం కో కన్వీనర్ కందుల తానేష్ తదితరులు పాల్గొన్నారు.




## సీపీఎం దివంగత నాయకుడు కామ్రేడ్ యర్రా శ్రీకాంత్ కు శ్రద్ధాంజలి ఘటించిన ఎంపీ వద్దిరాజు

**ఖమ్మం,ఏప్రిల్ 09 (ప్రజాక్షేత్రం):**బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బుధవారం ఉదయం సీపీఎం దివంగత నేత యర్రా శ్రీకాంత్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తమిళనాడులోని మధురైలో పార్టీ జాతీయ మహాసభలకు.హాజరయ్యేందుకు వెళ్లిన సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్రీకాంత్ అకాల మృత్యువుకు లోనైన విషయం తెలిసిందే,ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర ఖమ్మం శ్రీనివాస నగర్ ఏస్వీఎం పాఠశాల రోడ్డులో ఉన్న శ్రీకాంత్ ఇంటికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం అంతిమ యాత్రలో పాల్గొని పాడే మోసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమం లో పారిశ్రామికవేత్తలు,వివిద పార్టీల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ నీ గజ మాలతో సత్కరించిన తుర్క కాశ కార్మిక సంఘం నాయకులు


**నారాయణపురం,ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ నీ హైదరబాద్ లోని వారి నివాసంలో తుర్క కాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల తుర్కకాశ కార్మిక సంఘం కమిటీ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, కార్యదర్శులు,సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి గజ మాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు.అనంతరం తుర్క కాశ కార్మికులు ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ తో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తుర్క కాశ కార్మికుల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించి కార్మికులను గుర్తించి బండలు కొట్టుకుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనాన్ని కొనసాగిస్తున్న తుర్కా కాశ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ ని కోరుతూ రాబోయే రోజుల్లో తమ గొంతు చట్ట సభలలో మా కార్మికులు పడే కష్టాల గురించి రాష్ట్ర ప్రభుత్వానికి గట్టిగా వినిపించి తుర్క కాశ కార్మికులు బండలు కొట్టే సమయంలో ప్రమాదం జరిగినప్పుడు ఎక్స్ గ్రేషియా కల్పించాలి అని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి మా సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలి అని విజ్ఞప్తి చేశారు.అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో త్వరలో ఏర్పడే మంత్రివర్గ విస్తరణలో మీకు తప్పకుండా మంత్రి పదవి వస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ రాష్ట్ర మంత్రివర్గంలో ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ కి చోటు కల్పించి మైనార్టీ వర్గాలకు న్యాయం చేకూర్చాలని కోరడం జరిగింది.ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ కార్మికుల నాయకులతో మాట్లాడుతూ తుర్క కాశ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి చట్టసభలలో కార్మికుల సమస్యల పై నా గొంతు కార్మికుల పక్షాన వినిపించి కార్మికులకు అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకునే విధంగా కృషి చేస్తానని తెలియపరచారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ తుర్క కాశ కార్మిక సంఘం అన్ని జిల్లాల కమిటీల అధ్యక్షులు ఉపాధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నాంపల్లి బీజేపీ సమావేశంలో 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' పై అవగాహన సదస్సులు


- స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పోటీ చేయాలి:బీజేపీ నేత పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్
- వాజ్‌పేయి జయంతి వేడుకలు, బూత్ కమిటీ ఎన్నికలపై బీజేపీ దృష్టి

**నాంపల్లి,ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**భారతీయ జనతా పార్టీ నల్లగొండ జిల్లా శాఖ పిలుపు మేరకు నాంపల్లి మండల అధ్యక్షులు దాచేపల్లి నరసింహ ఆధ్వర్యంలో జరిగిన క్రియాశీలక సభ్యుల సమావేశానికి ముఖ్య వక్తగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ ముదిరాజ్ గారు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 10,11,12 తేదీలలో ప్రతి గ్రామంలో గామ్ చలో బస్తి చలో అభియాన్ కింద ప్రతి గ్రామానికి ఒక ముఖ్య వక్తని ఆ గ్రామానికి పంపించి ఆ వక్త సుమారు ఎనిమిది గంటల పాటు పర్యటించి పార్టీ నిర్దేశించిన బూత్ కమిటీల ఎన్నిక పార్టీ జెండా ఆవిష్కరణ వివరాలు వాజ్ పాయి శతజయంతి ఉత్సవాల. పేరుమీద సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన్ నేషన్ వన్ ఎలక్షన్ పేరుపైన ఆ గ్రామాలలో ఉన్నటువంటి యువకుల తోటి గ్రామ పెద్దలతోటి మేధావుల తోటి కుల సంఘ నాయకులతోటి అవగాహన సదస్సులు నిర్వహించాలని,అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో వార్డు మెంబర్ గాను సర్పంచ్ గాను ఎంపీటీసీగా గాను అవకాశం ఉన్నచోట ప్రతి కార్యకర్త పోటీ చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్టి మోర్చా రాష్ట్ర కోశాధికారి వర్త్య శంకర్ నాయక్ బీజేవైఎం రాష్ట్ర నాయకులు పానగంటి మహేష్ గౌడ్ బిజెపి మండల ఉపాధ్యక్షులు చల్లమల్ల కాంతారెడ్డి బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్ ఓబీసీ మోర్చ నాంపల్లి మండల అధ్యక్షులు పంగ ఈశ్వర్ బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు మారపాకుల శివ నాంపల్లి బూత్ అధ్యక్షులు తిప్పని శ్రీధర్ రెడ్డి పెద్దాపురం బూత్ అధ్యక్షులు పోలేని ప్రశాంత్ కూరాకుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## బాజాప జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజులును సన్మానించిన ఏలూరు బిజెపి పార్టీ నాయకులు


**ఏలూరు,ఏప్రిల్ 09 (ప్రజాక్షేత్రం):**భాజపా జాతీయ కార్యవర్గ సభ్యులు,రాష్ట్ర మాజీ అధ్యక్షులు,సోము వీర్రాజు రెండవ పర్యాయం ఎమ్మెల్సీ గా ఎన్నికైన సందర్భంగా వీరి యొక్క సన్మాన కార్యక్రమం లో ఏలూరు జిల్లా నుండి బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు విక్రమ్ కిషోర్ కుర్ర వెంకట వరప్రసాద్ ఎస్ ఆర్ ఆర్ రాజు పాల్గొని సత్కరించటం జరిగింది.



# మునిదేవుని పల్లి,మన్నాన్ పల్లి,మల్కాపూర్, గంగారాం పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలి.

**టిసిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర మోహన్ చారి.**

**కొండాపూర్,ఏప్రిల్ 09 (ప్రజాక్షేత్రం):**కొండాపూర్ మండల పరిధి లోని మునిదేవుని పల్లి,మన్నన్ పల్లి గ్రామాల్లో అక్రమ వెంచర్లకు అనుమతులు ఇచ్చారని అలాగే నిర్మాణాలు చేపడుతున్న వెంచర్లకు నోటీసులు ఇవ్వకుండా బిల్డర్ లకు సహకరిస్తున్న మన్నాన్ పల్లి,మునిదేవుని పల్లి పంచాయతి కార్యదర్శులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని టి సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి చంద్ర మోహన్ చారీ కోరారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్లో డిఆర్ఓ పద్మజ రాజునికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మన్నన్ పల్లి, మునిదేవుని పల్లి అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకొని పంచాయతీ కార్యదర్శులు అవినీతిపై విచారణ జరపాలని గంగారం చైతన్య వెంచర్లో అక్రమ రోడ్డు నిర్మాణం మల్లేపల్లి మల్కాపూర్ లో నిర్మిస్తున్న అక్రమ వెంచర్లపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి ప్రభుత్వ భూములను కాపాడాలని డిఆర్ఓ పద్మజ రాణి కీ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా టిసిపిఐ జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ చారి మాట్లాడుతూ మునిదేవునిపల్లి,మన్నన్ పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శుల అవినీతిపై విచారణ జరిపి వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. మామూళ్ల మత్తులో జోగుతూ అక్రమ వెంచర్లకు ప్లాట్లకు అనుమతులను ఇస్తున్నారని ప్రభుత్వ భూములు నుంచి ప్రైవేట్ వెంచర్లకు రోడ్లు వేస్తున్న అధికారులు కొండాపూర్ మండలంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అవినీతికి పాల్పడుతున్న కార్యదర్శులపై అక్రమంగా వెంచర్ల నిర్మిస్తున్న బిల్డర్ లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .



**మన్నన్ పల్లి పంచాయతీ కార్యదర్శి వివరణ.**

ప్రభుత్వ భూములను కాపాడ వలసింది రెవెన్యూ అధికారులకు ఉంటుంది. మన్నాన్నపల్లి గ్రామంలో వున్నా వెంచర్లకు అనుమతులు న్నాయి. చిన్న కొద్దిపాటి ఏదైనా ఉంటే నా దృష్టికి రానివి వుంటే సర్వే నెంబర్లతో తెలియజేస్తే పై అధికారుల దృష్టికి వెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

# కరెంటు స్తంభాన్ని ఢీ కొట్టిన బొలెరో

**వలిగొండ,ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమవారం స్టేజి వద్ద ప్రమాదం జరిగింది.స్థానికుల వివరాల ప్రకారం బోనగిరి నుండి వలిగొండ వైపు వెళ్తున్న బోలోరో అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది.దీంతో గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.ఈ ఘటనతో గ్రామంలో ఉదయం నుంచి విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడింది.



# ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్స్ అండ్ టెక్నీషియన్స్ యూనియన్

**కార్యాలయాన్ని ప్రారంభించిన ట్రాఫిక్ సిఐ సాంబశివరావు**

**ఖమ్మం,ఏప్రిల్ 09 (ప్రజాక్షేత్రం):**ప్రాణాపాయస్థితిలో,అత్యవసర పరిస్థితులల్లో ఆదుకునే ఆపద బాంధవ్యులు అంబులెన్స్ డ్రైవర్స్ అండ్ టెక్నీషియన్స్ అని ట్రాఫిక్ సిఐ సాంబశివరావు అన్నారు. అంబులెన్స్ డ్రైవర్స్ అండ్ టెక్నీషియన్స్ వలన ఎందరో ప్రాణాపాయ స్థితినుంచి బయటపడి ఉంటారని కొనియాడారు. ఖమ్మం నగరంలో ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్స్ అండ్ టెక్నీషియన్స్ నూతన కార్యాలయాన్ని ట్రాఫిక్ సిఐ సాంబశివరావు బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ డ్రైవర్స్, టెక్నీషియన్స్ పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు. కరోనా సమయంలో అంబులెన్స్ డ్రైవర్స్ ప్రాణాలకు తెగించి తమ సేవలను కొనసాగించారని అన్నారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బానోత్ సైదులు, కార్యదర్శి పి. మహేష్, ఉపాధ్యక్షులు,ఐ. సైదులు, కోశాధికారి యు.బాబు తదితరులు పాల్గొన్నారు.



# మొయినాబాద్ మండల్ ఎత్ బార్ పల్లి ఫామ్ హౌస్‌లో ముజ్రా పార్టీ అర్థ నగ్న డ్యాన్సులు

**మొయినాబాద్,ఏప్రిల్ 09 (ప్రజాక్షేత్రం):**మొయినాబాద్ మండల పరిధిలోనీ ఎత్ బార్ పల్లి ఫామ్ హౌస్ లో ముజ్రా పార్టీ కలకలం రేపింది. మెయినాబాద్ ఎత్ బార్ పల్లి నగర శివారులోని హాలీడే ఫామ్ హౌస్ లో బోరబండకు చెందిన వ్యక్తి అబ్దుల్ రియల్ ఎస్టేట్ వ్యాపారి బర్త్ డే పార్టీ ముసుగులో ముజ్రా పార్టీ నిర్వహించారు.ముజ్రా పార్టీ జరుగుతుందన్న పక్కా సమాచారంతో బుధవారం తెల్లవారుజామున మూడు నుండి నాలుగు గంటల సమయంలో పోలీసులు దాడులు నిర్వహించారు.



ఏడుగురు యువతులను,14మంది యువకులతో సహా 21 మందిని అరెస్టు చేశారు. ముజ్రా పార్టీ నిర్వాహకుడిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.సదరు యువతులను మహిళలను రెస్క్యూమ్‌కు తరలించారు.వారు పచ్చిమా బెంగాల్ మరియు ముంబయి ఇతర రాష్ట్రాల యువతులు ఉన్నారు. యువకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఆరు కార్లను సీజ్ చేశారు.దాడుల సమయంలో యువతీ యువకులు మద్యం సేవించి హుక్కా తాగుతూ ఒళ్లు తెలియకుండా అర్థ నగ్నంగా డ్యాన్సులు చేస్తూ మత్తులో ఉన్నారు.పార్టీ జరిగిన స్థలంలో మద్యం, హుక్కా, 70 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పెంచిన గ్యాస్ సిలిండర్ పెట్రోల్ డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం తగ్గించాలి.

**మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలి.**

**కొండాపూర్,ఏప్రిల్ 09 (ప్రజాక్షేత్రం):**మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని సిపిఎం కొండాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో కొండాపూర్ మండల చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేయడం జరిగింది.సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే రాజయ్య మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలపై భారం వెయ్యొద్దు వంట గ్యాస్ ధరలపై కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని వెంటనే తగ్గించాలి. ఇప్పటికే పేద ప్రజలు మధ్యతరగతి ప్రజలు నిత్యవసర వస్తువుల ధరలు పెంచి మోయలేని భారము కేంద్ర ప్రభుత్వం ప్రజల పైన మోపింది వంటగ్యాస్పై 50 రూపాయల పెంచడం కేంద్ర ప్రభుత్వం దారుణం అన్నారు. దీని వల్ల ఉజ్వల పథకం లబ్ధిదారులు సాధారణ వినియోగదారులతో పాటు మహాలక్ష్మి స్కీమ్ అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వంపై కూడా పెద్ద భారం పడుతుంది మోడీ ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరలను ఉపసంహరించుకోవాలని దీని కోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని అలాగే నిత్యవసర సరుకులు ధరలు నియంత్రణ చేస్తామని చెప్పిన కేంద్ర బీజేపీ ప్రభుత్వం అన్ని రకాల సరుకుల వస్తువుల ధరలు విపరీతంగా పెంచింది. అధికారంలోకి వచ్చినప్పటినుండి గ్యాస్ సిలిండర్ ధరలు 130.57 శాతం పెంచడంతోపాటు సబ్సిడీని కూడా తగ్గించుకుంటూ వచ్చింది. కార్పోరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రాయితీ లిస్టు రాష్ట్రంలోని వినియోగదారులపై సంవత్సరానికి 100 కోట్ల భారం మోపుతుంది పెంచినటువంటి గ్యాస్ పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని పేద ప్రజలకు భారం పడకుండా చూడాలని సిపిఎం పార్టీ కొండాపురం కార్యదర్శి అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బి వెంకన్న,జి నర్సింలు,ఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న హైమకి విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు చేయూత

**ప్రత్తిపాడు,ఏప్రిల్ 09 (ప్రజాక్షేత్రం):**కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో విశ్వ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన కట్టోజు ప్రసాద్ కుమార్తె హైమ కిడ్నీ వ్యాధితో బాధపడుతుండడంతో ఆమెకు ప్రత్తిపాడు విశ్వ బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు గానాల గంగాధర్ ఆధ్వర్యంలో విశ్వ బ్రాహ్మణ సంఘం తరపున రూ.16,200 ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న హైమని ఆర్థికంగా ఆదుకునేందుకు తమ వంతు సహకారం అందించామని,రానున్న రోజుల్లో ఆమెకు ఏ అవసరం వచ్చినా తామందరూ ముందుంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గానాల గంగాధర్, జిల్లా క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ ధరణాలకోట శ్రీను,ఉపాధ్యక్షుడు,ధరణాలకోట. వీరబాబ,ఎ. రమణ తదితరులు పాల్గొన్నారు.



# నర్రా రాఘవరెడ్డి స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలి:సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ

**చండూరు,ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**నర్రా రాఘవరెడ్డి స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ అన్నారు. బుధవారం చండూరులోని చండూర్ మార్కెట్ యార్డులో నర్రా రాఘవరెడ్డి 10వ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ, నిజమైన ప్రతినిధి అంటే ప్రజలకు ఆదర్శంగా నిలవాలని అలాంటి నాయకులలో నర్రా రాఘవరెడ్డి ఒకరని ఆయన అన్నారు.నేటితరం నర్రా రాఘవ రెడ్డి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజా ప్రతినిధి అంటే నర్రా రాఘవరెడ్డి లాగా నిబద్ధత కలిగి ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని,మాటలు చెప్పకుండా కాలం కాలయాపన చేయకుండా ప్రజలకు పనిచేసే విధంగా ఉండాలని అన్నారు.తన జీవితమంతా పోరాటాలతో సమస్యలతో కూడుకున్నప్పటికీ వడిదొడ్కు లేకుండా నమ్ముకున్న ఆశయం కోసం తుద కంట వరకు నిలబడ్డారని చెప్పారు. ఆయన అధికారులతో చర్చించేటప్పుడు తెలుగు భాషలోనే మాట్లాడేవారని, అధికారులతో కూడా మాతృభాషలోనే ప్రజలకు సమాధానం చెప్పాలని చెప్పే వారని చెప్పారు.నకిరేకల్ నియోజకవర్గంలో ప్రతి పెద్ద ఊర్లో హైస్కూలు నిర్మాణం చేయించారని,మంచినీటి సమస్య,ఆరోగ్య సమస్యలు లేకుండా చూశారని చెప్పారు. ఆరోగ్య సమస్యలు నాయకత్వంగాని,ప్రజలు అనారోగ్యానికి గురి అయినప్పుడు స్వయంగా వెంటబెట్టుకొని వైద్యం చేయించే వారిని గుర్తు చేశారు. ఫ్లోరైడ్ విముక్తి పోరాటంలో మరియు ఎస్ఎల్బీసీ సొరంగంకై సాగిన పోరాటంలో నర్రా రాఘవ రెడ్డి ప్రముఖులని అన్నారు.చట్టసభలలో ఇప్పుడు జరుగుతున్న చర్చలు లాగా ఆరోజు లో లేవని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు కొన్ని ప్రత్యేక నిర్ణయాలు తీసుకున్నప్పుడు నిర్భయంగా ఆ నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని రాఘవరెడ్డి కోరారు.నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ విముక్తి చేయాలనే తపనతోనే ఎస్ఎల్బీసీ సొరంగం అయితే ఆలస్యం అవుతుందని నార్ల తాతారావు వెంటబెట్టుకుని ఎన్టీ రామారావు దగ్గరికి తీసుకెళ్లి లిఫ్ట్ ద్వారా పూర్తి చేయాలని ఆయన సూచించారని ఆయన అన్నారు ప్రజా సమస్యలను తన సమస్యగా అనుకొని వారి సమస్యను వెంటనే పరిష్కరించిన మహనీయుడు నర్రా రాఘవరెడ్డి అన్నారు.నర రాఘవ రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మోగుదాల వెంకటేశం,చిట్టి మల్ల లింగయ్య,నేర్మట గ్రామ శాఖ కార్యదర్శి బల్లెం స్వామి, సిపిఎం నాయకులు ఈరటి వెంకటయ్య,యాదయ్య, నరసింహ,హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు సాయం కృష్ణయ్య,కావలి బిక్షం,దోటి జగన్,కావలి చిరంజీవి,గాలెంక నరేష్, సాయం శేఖర్,పాశం శేఖర్, బొమ్మర గోని లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# జంగారెడ్డిగూడెం పట్టణంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

**ఏలూరు,ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ బుధవారం జంగారెడ్డిగూడెం పట్టణంలో ఉదయం నుండి సాయంత్రం వరకు సుడిగాలి పర్యటన చేస్తూ బిజీబిజీగా గడిపేసారు. పట్టణంలో రూ.4.18 కోట్ల వ్యయం కాగల అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. పట్టణంలో 69 లక్షలతో నిర్మించిన త్రాగునీటి పథకానికి,రూ.2 కోట్ల 11 లక్షల వ్యయం కాగల రోడ్లకు ప్రారంభోత్సవాలు చేశారు రూ.1.38 కోట్ల వ్యయం కాగల సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఉదయం ఒక ప్రైవేట్ ఆసుపత్రి లో ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పది గంటల నుండి ఒంటిగంట వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి విన్నతుల సేకరించారు.అనంతరం పేద ప్రాంతాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రోజంతా పట్టణంలో బిజీబిజీగా తిరుగుతూ కేడర్ను ఉత్తేజ పరుస్తూ శాసనసభ్యులు రోషన్ కుమార్ ముందుకు సాగారు.



# ఏలూరు పూసరాజు పల్లి టిడిపి కార్యాలయంలో సభ్యత్వ కార్డులు పంపిణీ చేసిన టిడిపి పార్టీ జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు.

**ఏలూరు జిల్లా,ఏప్రిల్ 09 (ప్రజాక్షేత్రం):** బుసరాజుపల్లి టీడీపీ క్యాంపు కార్యాలయంలో సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు ప్రారంభించారు.ఏలూరులో జరిగిన వైసీపీ ఆత్మీయ సమావేశంలో కారుమూరి వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేసిన గన్ని. మాజీ మంత్రి కారుమూరి ఒక యూస్లెస్ ఫెలో..కారుమూరి వ్యాఖ్యలు రెచ్చ కొట్టేవిధంగా ఉన్నాయి.పోలీసులని గుడ్డలు ఊడదీసి కొట్టడం అనే మాటలు దేనికి సంకేతం అని జగన్ కి ప్రశ్నలు వేశారు. ప్రతిపక్ష హోదా లేకపోయినా మాజీ సీఎం జగన్ కి పూర్తి స్థాయి భద్రత కల్పించాం. వైసిపి నేతల మాటలు రాష్ట్రంలో శాంతి భద్రతలకి విఘాతం కలిగించే విధంగా ఉన్నాయి.



# ఇమ్మానుయేల్ లూథరన్ చర్చ్ అభివృద్ధికి కృషి చేస్తా:రెవ ఇనుకపాటి శ్యామ్యుమార్.

**విశాఖపట్నం,ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**ఇమ్మానుయేల్ లూథరన్ చర్చ్ అభివృద్ధికి నిత్యం కృషి చేసి విశ్వాసకుల మన్ననలను పొందుతానని పేరిష్ పాస్టర్ బాధ్యతలు చేపట్టిన రెవ.ఇనుకపాటి శామ్యూల్ కుమార్ అన్నారు. విశాఖలోని ఎంవీపీ కాలనీలోని ఇమ్మానుయేల్ టూథరన్ చర్చిలో పేరిష్ పాస్టర్ గా బాధ్యతలు చేపట్టిన తరువాత ఆయన బుధవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించింది ఏసుక్రీస్తు అని తెలిపారు.పరిశుద్ధఆత్మ అయిన దేవదేవుడైన ఏసుప్రభు కృప తో తాను ఈ బాధ్యతలు చేపట్టానని, ఇప్పటివరకూ పరిపాలనా పరంగానూ,ఆర్థికపరంగానూ అనేక నమస్యలు ఎదుర్కొన్న ఈ పవిత్రమైన ఇమ్మానుయేల్ చర్చిని సరైన గాడిన పెట్టేందుకు ప్రభు దీవెనలతో పాటు విశ్వాసకుల ప్రేమాభిమానాలు కూడా తనకు లభించాలని కోరారు. సంఘస్తులు అందరూ



ఐక్యంగా ఉంటూ సంఘ అభివృద్ధికి సహకరించాలని కోరారు.బాధలు అనుభవిస్తున్న ప్రజల కోసమే క్రీస్తు పరితపించారన్నారు. మన వలే మన పొరుగువారిని కూడా ప్రేమించాలనే ఏసుప్రభు చెప్పిన పవిత్రమైన వాక్యాలను మనం ఆచరించాలని,ఇదే విధంగా మనం కూడా సేవా కార్యక్రమాల్లో కూడా నిర్వహిస్తూ ఉండాలని ఆకాంక్షించారు.

# 8 కోట్ల విలువైన 2 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా.

- అందులో అద్భుతమైన భవనంతో పాటు సిమ్మింగ్ పూల్.
- 2003-2004 సంవత్సరంలో రికార్డు తారుమారు.
- మామిడి తోట ఏర్పాటు చేసి బిజినెస్ చేస్తున్న కబ్జాదారులు.
- రైతుల పేర్ల నుండి రియార్టర్ పేర్లకు మార్పు.
- గ్రామపంచాయతీ అనుమతి లేకుండానే భవన నిర్మాణం.



కొండాపూర్ ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ భూమి కబ్జాలకు పాల్పడ్డ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపింది. అందరికీ తెలిసిన విషయమే. కాగా కొండాపూర్ మండల పరిధిలోని మన్నాన్పల్లి గ్రామ ప్రభుత్వ భూమి రెండు ఎకరాలు శంకర్ పల్లి నుండి వికారాబాద్ వెళ్లే ప్రధాన రహదారి పక్కనే వున్నా దాదాపు సుమారు 7 కోట్లకు ఎకరం పలుకుతున్న భూమిని కబ్జా చేసారు. వివరాల్లోకెళ్తే మన్నాన్పల్లి గ్రామ రైతు మందుల పరమయ్య, ఆంజనేయులు పేర్ల పై నుండి హైదరాబాద్ కు చెందిన బడా రియాటర్లు విద్యాసాగర్, వరప్రసాద్ పేర్లపైకి సర్వే నెంబర్ 190/1,190/ఆ లో పూర్తి విస్తీర్ణం 2 ఎకరాలు 20032004లో తారుమారు కావడం జరిగింది. అప్పటి నుండి నేటి వరకు మామిడి తోట తాగు చేస్తూ సంవత్సరానికి మూడు నుంచి నాలుగు లక్షల వ్యాపారం చేస్తున్నారు. ఈ సంఘటన పలుమార్లు వార్తాపత్రికల్లో ప్రచురించినా ఇంతకు ముందున్న రెవెన్యూ అధికారులు కేసు కోర్టులో ఉందని ఏదో ఒక మాట చెప్పి ఊరుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రభుత్వ భూమి (అసైన్మెంట్) భూమి అమ్మడం గాని కొనడం గాని జరిగినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటారు.

అసైన్మెంట్ భూములో మామిడి తోట ఏర్పాటు చేసి బిజినెస్గా మపంచాయతీ పరిధిలో ఏదైనా నిర్మించాలంటే గ్రామపంచాయతీ అనుమతులు తప్పకుండా కావలసి ఉంటుంది. కాని దాదాపు 20 సంవత్సరాల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా పామోస్ ఏర్పాటు చేసి అందులో కూలీలు ఉండడానికి ఏర్పాటు చేశామని మాయమాటలు చెప్పుతున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలను చేపట్టిన వారిపై గ్రామ పంచాయతీ సెక్రెటరీ తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అన్నారు.

**నూతన పంచాయతీ కార్యదర్శి వివరణ**

ప్రభుత్వ భూమి 190 సర్వే నెంబర్లో గల రెండు ఎకరాల పొలంలో ఉన్న భవనానికి మేము ఎటువంటి అనుమతులు ఇవ్వలేము. మాకు దర ఖాస్తు చేసుకోలేరు. వారి దగ్గర నుంచి ఎలాంటి టాక్స్ వసూలు చేయడం లేదన్నారు. ప్రభుత్వ భూములు రెవెన్యూ, గ్రామపంచాయతీ అధికారులు అనుమతి లేకుండా విద్యుత్ మీటర్ బిగించడం ఉండదు. ఈ రూల్స్ అన్ని పక్కన పెట్టి యధావిధిగా వారికి ప్రభుత్వ భూములు కొంత మామూళ్లకు పాల్పడి వారికి మీటర్ బిగించారు.

2004లో గ్రామ పంచాయితీ కార్యదర్శి అనుమతి లేకుండా ఇల్లుకు మీటర్ ఎలా బిగించారు.

కావున సంబంధిత రెవెన్యూ, గ్రామపంచాయతీ, విద్యుత్ అధికారులు స్పందించి రెండు ఎకరాల ప్రభుత్వ భూమి అక్రమాలకు పాల్పడి భూమి కబ్జాకు పాల్పడ్డ వారిపై నాకు చర్యలు తీసుకొని గ్రామపంచాయతీచట్ట ప్రకారం అనుమతి లేని నిర్మాణాలు ఏర్పాటు చేసినందుకు వారిపై తమ చర్యలు తీసుకొని విద్యుత్ అధికారులు ప్రభుత్వ భూమిలో రెవెన్యూ అధికారుల గ్రామపంచాయతీ అధికారుల అనుమతి లేకుండానే విద్యుత్ మీటర్ బిగించిన వాళ్ళపై సంబంధిత అందరూ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజాలు కొరడం జరిగింది.

## రేపటి నుండి ఎస్సారెస్పీ నీరు విడుదల

- డి-83,డి-86 కాల్వల ద్వారా ఎస్సారెస్పీ నీటి విడుదల.
- ఇదే చివరి తడికి నీటి సరఫరా.
- వృదా చేయకుండా అవసరం మేరకు పంటలకు సాగునీరు వాడుకోవాలి.
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**పెద్దపల్లి, ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):** పెద్దపల్లి జిల్లాలోని వివిధ మండలాలకు, పెద్దపల్లి నియోజకవర్గం చివరి ఆయకట్టు వరకు చివరి తడి కింద ప్రత్యేకంగా డి83,డి86 ప్రధాన కాల్వల నుండి రేపటి నుండి ఎస్సారెస్పీ నీరు విడుదల చేస్తున్నట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు తెలిపారు. పెద్దపల్లిలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో నిర్ణయించిన మేరకు సాగునీటి సరఫరా గడువు ముగిసినా అక్కడక్కడా వరి, మొక్కజొన్న పంటలకు కొంతమేర సాగునీరు అవసరమని గుర్తించి ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి సీఎంను చివరితడి నీటి సరఫరాకు ఒప్పించామని తెలిపారు. నాలుగు రోజుల పాటు రెండూ ప్రధాన కాల్వల ద్వారా ఎస్సారెస్పీ నీరు సరఫరా చేస్తామని, రైతులు నీటిని వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టులో నీరు అడుగంటిన దృష్ట్యా కేవలం తాగునీటి అవసరాలకే నీటిని వినియోగిస్తారని తెలిపారు.

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గుర్తుతెలియని వ్యక్తి మృతిదేహం

**నిజామాబాద్,ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**



జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి బుధవారం మృతిచెందారు.ఆర్మూర్ బస్టాండ్ ఏరియాలో బిక్షాటన చేస్తూ ఒక్కసారిగా కళ్ళు తిరిగి పడిపోవడంతో అక్కడున్న స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతుడి వయస్సు సుమారు 20 నుండి 28 సంవత్సరాల వరకు ఉండవచ్చని మృతుడు ఒంటిపై తెలుపు నలుపు రంగు టీ షర్టు ఉందని మృతుడి ఆచూకీ తెలిసినవారు ఆర్మూర్ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఆర్మూర్ లో గుర్తు తెలియని మృతిదేహం లభ్యం



**నిజామాబాద్,ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**ఆర్మూర్ శివారులో హోటల్ పక్కన గల కాలి ప్రదేశంలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి దేహం లభ్యమైంది.మృతుడి వయస్సు సుమారు 15 నుండి 25 సంవత్సరాల మధ్య ఉంటుందని వృత్తిని ఒంటిపై ఎరుపు రంగు టీషర్టు,బ్లూ కలర్ జీన్స్ పాయింట్ ఉందని ఆచూకీ తెలిసినవారు ఆర్మూర్ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని సిఐ కోరారు.పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పీరం చెరువు సరస్సును కబ్జా నుంచి రక్షించండి

**గండిపేట ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పీరం చెరువు గ్రామ సరస్సును కబ్జా నుంచి కాపాడాలని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బీఆర్ఎస్ ప్రతినిధి బృందం రాకేష్ రత్నం సిహెచ్ ఉదయ్ కుమార్ వారి బృందం డిమాండ్ చేశారు. మంగళవారం గండిపేట మండల తహసీల్దార్ శ్రీనివాస్రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండ్లగూడ కార్పొరేషన్ లోని పీరం చెరువు సరస్సును రంగారెడ్డి జిల్లాలో పురాతనమైన అత్యంత కీలకమైన నీటి వనరులలో ఒకటి అన్నారు. చారిత్రాత్మకమైన పీరం పేరం చెరువు సరస్సులో పెరుగుతున్న అక్రమ నిర్మాణాలు, చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడుతున్నారని వీటిని అరికట్టాలన్నారు. ఈ విషయాన్ని నార్సింగి పోలీస్ స్టేషన్, ఆర్డీవో రాజేంద్రనగర్, బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, జిల్లా కలెక్టర్, తహసీల్దారు వినతిపత్రాలు అందజేసినట్టు తెలిపారు. విలువైన సరస్సును కబ్జాలు చేస్తుంటే సంబంధించిన అధికారులు పట్టించుకోని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎరువుల నర్సింగ్ రావు, మహేందర్, నరేంద్ర, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## నాగర్ గూడ బస్ స్టేషన్ లోకి బస్సులు రాక ప్రజల ఇబ్బందులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం)**రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని నాగర్ గూడ బస్ స్టేషన్ లోకి బస్సులు రాక, భానుని ప్రతాపానికి, మండుటెండలో ప్రయాణికులు, వారి వారి స్థలాలకు వెళ్ళవలసి ఉన్నప్పటికీ, షాద్ నగర్, రాజేంద్రనగర్, వికారాబాద్, డిపో బస్సులు, నాగర్ గూడ బస్ స్టేషన్ లోకి రాకపోవడంతో, ప్రయాణికులు రోడ్డు ప్రక్కన మండుటెండలో నిలబడి, ప్రయాణించవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయా గ్రామాల ప్రయాణికులు ఆర్టీసీ, కండక్టర్, డ్రైవర్లపై మండిపడుతున్నారు. అసలే నాగర్ కూడా బస్ స్టేషన్ లో కూర్చోవడానికి స్థలం కూడా లేనప్పటికీ, కనీసం నిలబడడానికి ఒక వేప చెట్టు ఉన్నప్పటికీ దాని కింద నిలబడి బస్సుల కోసం వేచిచూడాల్సి వస్తుందని వచ్చే బస్సులు మాత్రం షాద్ నగర్ డిపోకు చెందిన బస్సులు రోడ్డు పక్కనే బస్సులు ఆపి ప్రయాణికులను చేరవేస్తున్నారు. అదేవిధంగా రాజేంద్రనగర్ డిపోకు చెందిన బస్సులు, నాగర్ గూడ బస్ స్టేషన్ లోకి రాకుండా మార్గమధ్యం నుండి రాజేంద్రనగర్ డిపో బస్సులు వెళ్లిపోతున్నాయని దీంతో బస్సులు ఎలాగైనా డిపోలోకి వస్తాయని ప్రయాణికులు ఎదురుచూస్తున్నప్పటికీ రాజేంద్రనగర్ డిపో బస్సులు మాత్రం మార్గ మధ్యం నుండే వెళ్లిపోవడంతో ప్రయాణికులు నాగర్ గూడ బస్ స్టేషన్ లో ఉండవలసి వస్తుందని ప్రయాణికులు ఆర్టీసీ కండక్టర్ డ్రైవర్ల పై విమర్శలు గుప్పిస్తున్నారు. రాజేంద్రనగర్ డిపో బస్సు కోసం తాము శంషాబాద్ కు వెళ్లవలసి ఉండటం ఉన్నప్పటికీ, బస్సు మాత్రం మార్గమధ్య నుండి వెళ్లిపోవడం అధికారుల నిర్లక్ష్యం కండక్టర్, డ్రైవర్ ఇష్టానుసారంగా మారిందని దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాజేందర్ నగర్ డిపో బస్సులు,కూడా, బస్ స్టేషన్ లోపలికి వచ్చి వెళ్లాలని ప్రయాణికులు, కండక్టర్, డ్రైవర్, వారి రూట్లను మార్చుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు, అదేవిధంగా షాదగర్ డిపోకు చెందిన బస్సులు, ప్రతిరోజు బస్ స్టేషన్ లోకి రాకుండా రోడ్ వైపు బస్సులను ఆపి ప్రజలను బస్సులోకి ఎక్కించుకొని ప్రయాణం కొనసాగిస్తున్నారు. భానుని ప్రతాపానికి మండే ఎండలో నిలబడి ఉన్నప్పటికీ నాగర్ గూడ బస్ స్టేషన్ లో కనీస సౌకర్యాలు లేకపోవడంతో బస్ స్టేషన్ లోపల ఒక వేప చెట్టు ఉండటంతో దాని కింద వేడిమికి నిలబడి బస్సు వచ్చేసరికి రోడ్డు పక్కకు వెళ్లి బస్సులో ఎక్కి ప్రయాణించవలసి పరిస్థితి ఏర్పడుతుందని ఆయా గ్రామాల ప్రజలు అధికారుల పై అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా షాద్ నగర్, వికారాబాద్, శంషాబాద్, షాద్ నగర్, డిప్పు బస్సులు బస్ స్టేషన్ లోకి వచ్చివెళ్లిపోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



## గౌడ ప్రభంజనం జాతీయ మాసపత్రిక డైరీ క్యాలెండర్ ఆవిష్కరించిన : బీసి ఫైనాన్స్ కమీషన్ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్

**హైదరాబాద్ ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**గౌడ కులస్తుల హక్కులు సమస్యలపై చైతన్య పరుస్తూ గౌడ కులాలు బీసిల ఐక్యతకు కృషి చేస్తున్న గౌడ ప్రభంజనం జాతీయ మాసపత్రిక ఉగాది తెలుగు నూతన సంవత్సర క్యాలెండర్,డైరీ ని బీసి ఫైనాన్స్ కమీషన్ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్,బీసి కమీషన్ కార్పోరేషన్ సభ్యులు బాల లక్ష్మి గౌడ్ గారితో హైదరాబాద్ లోని తన బీసి ఫైనాన్స్ కమీషన్ కార్పోరేషన్ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌడ కులస్తుల సమస్యలు మాస పత్రిక ద్వారా వెలుగులోకి తెస్తున్నందుకు గౌడ ప్రభంజనం జాతీయ మాసపత్రిక చీఫ్ ఎడిటర్ మంద వేణుగోపాల్ గౌడ్ ను అభినందిస్తున్నట్లు తెలిపారు. త్వరలో గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గౌండ్ల ఆడబిడ్డ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి నిత్యాన్నదాన సత్రం కొండగట్టులో ఏర్పాటు చేస్తున్నందుకు ఆనందంగా ఉందని గౌడ్ ల కొరకు చేస్తున్న కృషి అభినందనీయం అని అన్నారు. గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ మాట్రిమోని ఫౌండర్స్ ఆదర్శ కిరణం మాస పత్రిక సంపాదకులు వంగాల బాల రాజ్ గౌడ్, మంజుల గౌడ్,గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మడ్డి శ్రీనివాస్ గౌడ్,మంద సాగర్ గౌడ్, మడ్డి సాయి గౌడ్, రాజేంద్ర ప్రసాద్, రవి, రాజేంద్ర ప్రసాద్ పలువురు గౌడ సంఘం నాయకులు,బీసి నాయకులు పాల్గొన్నారు.



## పన్నుల సేకరణలో వనపర్తి మున్సిపాలిటీకి పెరిగిన ఆదాయం

- కోటికి పైగా అదనంగా వసూలు
- పన్నుల సేకరణలో వనపర్తి పురపాలిక సిబ్బంది కృషి
- మున్సిపాలిటీ సిబ్బంది పనితీరుపై మెచ్చుకున్న కలెక్టర్



**వనపర్తి ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**పన్నుల వసూళ్లలో వనపర్తి మున్సిపాలిటీకి ఈ ఆర్థిక సంవత్సరం ఆదాయం గణనీయంగా పెరిగింది. గత ఆర్థిక సంవత్సరానికి పోలిస్తే ఈసారి కోటికి పైగా సిబ్బంది వసూలు చేశారు. గతేడాదితో పోలిస్తే భారీగా పన్నుల వసూళ్లు ఫలితంగా పెరిగిన మున్సిపాలిటీ ఆదాయం దీంతో జిల్లా కలెక్టర్ మున్సిపల్ సిబ్బందిపై మెచ్చుకొని అందించారు. 202324 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 202425 లో రూపాయలు కోటికి పైగా అదనంగా వసూలు చేసిన సిబ్బంది. 202324 లో రూ. 4.43 కోట్లు ఆస్తి పన్ను వసూలు కాగా, 202425 లో రూ.5.55 కోట్లు వసూళ్లు చేశారు. వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో పన్నుల వసూలులో సిబ్బంది 202425 ఆర్థిక సంవత్సరంలో మెరుగైన పనితీరు కనబరిచారు. 2023 24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 202425 లో ఆస్తి పన్నులు రూపాయలు కోటికి పైగా అదనంగా వసూలు చేసి మున్సిపాలిటీ ఆదాయం పెంచారు. అదేవిధంగా నిర్దేశించిన లక్ష్యంలో 50.78% లక్ష్యాని సాధించగలిగారు. ఇక నల్ల పన్నుల విషయానికి వస్తే 202324 లో రూ. 35.63 లక్షలు వసూలు కాగా, 202425 లో రూ.1.27 కోట్లు వసూళ్లు చేసి, మొండి బకాయిలను రాబట్టారు. మొత్తంగా చూస్తే సెల్ఫ్ అసెస్మెంట్లు, ఆస్తి పన్ను, నీటి పన్ను, ట్రేడ్ లైసెన్స్, తై బజార్ వేలం, దుకాణాల అద్దెలు, భవన అనుమతులు, మొత్తం కలిపి రూ. 11.29 కోట్ల వసూలు చేసి మున్సిపాలిటీకి ఆదాయాన్ని సమకూర్చారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మున్సిపల్ ఈ ఏడాది పన్నుల వసూళ్లు చేయడంలో వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మిగతా మున్సిపల్ సిబ్బంది బాగా శ్రమించారని అన్నారు. 19 బృందాలను ఏర్పాటు చేసి పన్నుల బకాయి దారులు అందరికీ నోటీసులు అందజేయడం, మైక్ ఆటోల ద్వారా అనౌన్స్మెంట్ చేయించడం, వినియోగదారుల ఫోన్లకు బల్క్ మెసేజ్లు పంపించడం వంటివి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇవే కాకుండా పట్టణం యందు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం, శానిటేషన్ వాహనాల ద్వారా పన్ను చెల్లింపుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం జరిగిందనాన్నాలరు. పన్నుల వసూళ్లలో వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు ఉదయం నుంచి రాత్రి దాకా బాగా శ్రమించడం జరిగిందని. వారికి అభినందనలు. తెలియజేశారు.

## ఇంటి ఇంటి నుండి పండుగలా రజతోత్సవ సభకు రావాలి.

- రజతోత్సవ సన్నాహక సమావేశం
- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్
- అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపు.



**వనపర్తి ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**కె.సి.ఆర్ అధ్యక్షతన ఈనెల 27న వరంగల్ నందు జరగబోవు రజతోత్సవ సభకు ఇంటి ఇంటి నుండి ప్రజలు పార్టీ శ్రేణులు తరలిరావాలని బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్లు పిలుపునిచ్చారు. అందులో భాగంగా సన్నాహక సమావేశం ఈరోజు మున్సిపాలిటీ పరిధిలోని మెట్టుపల్లి(6వ వార్డ్)నందు జరిగింది. ఇట్టి సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ 14 ఏండ్ల ఉద్యమ చరిత్ర అనంతరం 10ఏండ్ల అధికారంలో తెలంగాణ సుభిక్షంగా ఉండి హరిజన, గిరిజన, బడుగు వర్గాలు, రైతు కార్మిక కర్షక విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారు అని అన్నారు. అనేక దుష్ప్రచారాలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని కరెంట్, రైతు భరోసా రైతు రుణ మాఫీ రైతు భీమా వంటి పథకాలకు తిలోదకాలు ఇచ్చిందిదని దుయ్యబట్టారు. ఆరు గ్యారంటీలు,420 హామీలు మహిళలకు 2500, తులం బంగారం, నిరుద్యోగ భృతి, విద్యార్థులకు విద్యా భరోసా, స్కూటీలు వంటి పథకాలు తుంగలో తొక్కి ప్రజలను మోసం చేశారని విమర్శించారు. అందుకే ప్రభుత్వ మెడలు వంచి హామీలు అమలు చేసేవరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని తెలంగాణ అస్థిత్వం కోసం పుట్టిన పార్టీ బి.ఆర్.ఎస్ అని రజతోత్సవ సభకు ప్రజలు పండగలా తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తుందని ఈ సభ విజయవంతం అవుతుందని ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెండెం. కురుమూర్తియాదవ్, నందిమల్ల.అశోక్, గంధం. పరంజ్యోతి, గులాం ఖాదర్ ఖాన్, బండారు.కృష్ణ, నాగన్న యాదవ్, కంచె.రవి, ఉంగ్లం తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, జోహెబ్ హుస్సేన్, డాక్టర్. ధ్యానియల్, సూర్య వంశంగిరి, స్టార్ రహీమ్, ఆరీఫ్, సింగణ మోనిగోపాల్, తిరుపతి యాదవ్,రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.


## ప్రాథమిక పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్రమం




**జగిత్యాలఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):** బీర్పూర్ మండలం బుధవారం రోజున పి.ఎం.శ్రీ ఎంపీపీ ఎస్ బీర్పూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జపాక సుదర్శన్ ఆధ్వర్యంలో పీఎం శ్రీ పథకంలో భాగంగా "ఏక్ భారత్ శ్రేష్ట భారత్" కార్యక్రమం ను నిర్వహించడం జరిగింది. ఇందులో ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ మాట్లాడుతూ.. విద్యార్థులకు దేశభక్తి, జాతీయ సమైక్యతను పెంపొందించడం కొరకు వివిధ రకాల కృత్యాలను విద్యార్థులచే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత ,మండల విద్యాధికారి సిరిపురం నాగభూషణం, ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, ఉపాధ్యాయులు ఎం .రమాదేవి, బోగ నాగరాణి, బి .స్వరూప, బి. లలిత మౌనిక, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకానికి 1211 దరఖాస్తులు

**నిరుద్యోగ యువతీ యువకులు దరఖాస్తులు అందిస్తున్నారు.**




**వనపర్తి ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ పథకాల ద్వారా ఆర్థికంగా ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా లబ్ధి పొందేందుకు యువతీ యువకులు ముందుకు వచ్చి దరఖాస్తు చేసుకుంటున్నారు. జిల్లాలో ఎంపీడీవో కార్యాలయం, మున్సిపాలిటీలో రెండు కౌంటర్లను ప్రారంభించారు. దరఖాస్తులు మున్సిపాలిటీలో మార్చి 26 నుంచి తీసుకోగా ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 4 నుంచి దరఖాస్తుల స్వీకరిస్తున్నారు. కాగా నేటి వరకు రెండు కౌంటర్లలో కలిపి మొత్తం 1211 దరఖాస్తులు అందాయి. నేటి వరకు ఎంపీడీవో కార్యాలయంలో 481, మున్సిపాలిటీ కార్యాలయంలో 730 దరఖాస్తులు చేసుకున్నారు. ఈ పథకం దరఖాస్తులు చేసుకోవడానికి నిరుద్యోగ యువతీ యువకులు కులం ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ దృవీకరణ పత్రాల కోసం తహసిల్దార్ కార్యాలయాలకు వెళ్లి తెచ్చుకుంటున్నారు. నెల 14న చివరి తేదీ కావడంతో అర్హులైన వారు చేసుకోవడానికి ముందుకు వస్తున్నారు. దరఖాస్తుల స్వీకరణ తర్వాత అధికారులు అర్హులైన వారికి ఎంపిక చేసి వారికి పథకం ద్వారా బ్యాంకు లింకేజీ తో వారికి ఆర్థిక పరంగా ఆదుకుంటారు. మున్సిపాలిటీలో ఈ పథకానికి మెప్మా సిబ్బందికి అప్పజెప్పగా, ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బందికి ఈ బాధ్యతను అప్పజెప్పారు.

# శంకర్ పల్లి లో అసైన్మెంట్ భూములు కబ్జా...!






village- Adverse News titled "శంకర్‌పల్లి సబ్ అర్బన్ విల్లాస్ బరితెగింపు" published in Navabhoomi Newspaper on dt. 24.03.2025 regarding encroachment of Govt. Land in Sy.No's. 285,286,289 and 316 situated at Shankarpally Village- Detailed report called for- Reg.

Ref: Adverse News titled "శంకర్‌పల్లి సబ్ అర్బన్ విల్లాస్ బరితెగింపు" published in Navabhoomi Newspaper on dt. 24.03.2025

****

I invite kind attention to the subject and reference cited, An Adverse news item is published in Navabhoomi Newspaper with title of "శంకర్‌పల్లి సబ్ అర్బన్ విల్లాస్ బరితెగింపు" alleging illegal encroachment of government land in Sy.No. 285,286,289 and 316 situated at Shankarpally village, Shankarpally Mandal, Ranga Reddy District.

In this regard, you are requested to enquire into take necessary action and submit a detailed report within two (2) days without fail.

Encl:a.a

Yours faithfully,

Revenue Divisional Officer,
Chevella Division.




- శంకర్ పల్లి లో ఎన్ని అక్రమాలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు.
- పత్తాలేని శంకర్ పల్లి ఎమ్మార్వో.
- అంతా నా ఇష్టం! సబ్ అర్బన్ విల్లాస్ యాజమాన్యం.
- అధికారుల కనుసైగలోని ఈ అక్రమాలు.
- ఎన్ని ఫిర్యాదులు చేసిన పట్టించుకోని శంకర్ పల్లి రెవెన్యూ అధికారులు.

**శంకర్ పల్లి ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**భూమి లేని నిరుపేదలైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు గతంలో ప్రభుత్వం అసైన్డ్ చేసింది. ఆ భూములను కేవలం సాగు చేసుకొని జీవనం సాగించాలని రెవెన్యూ చట్టం చెబుతున్నది. కానీ ఎట్టి పరిస్థితిల్లో ఆ భూమిని విక్రయించే అధికారాలు అసైన్డారులకు లేదనే విషయం సుస్పష్టం. కొంత మంది పేదలు ఆ భూమిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న తరుణంలో ఆర్థిక ఇబ్బందులకు గురై భూములను విక్రయించుకుంటారు. అసైన్డ్ భూములను కొనుగోలు చేసిన రాజకీయ, ఆర్థిక పలుకుబడి కలిగిన నేతలకు చట్టానికి విరుద్ధమైన పనులు సక్రమం చేయడానికి రెవెన్యూ అధికారులు శాయశక్తులా కృషి చేస్తున్నారు. అదే పేదలు అసైన్డ్ భూములు కొనుగోలు చేసుకుని గూడు కోసం నిర్మాణాలు చేస్తే చట్ట ప్రకారం నేరమంటూ కూల్చివేయడం జరుగుతుంది. పెద్దలకు, పేదలకు వేరువేరుగా రెవెన్యూ చట్టాలు పనిచేస్తున్నాయా అంటే అవుననే సమాధానం శంకర్పల్లి రెవెన్యూ అధికారులు ఆచరణలో స్పష్టంగా కనిపిస్తున్నది.

**శంకర్ పల్లి అక్రమ అసలు కథ ఇది**

రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి పట్టణకేంద్ర రెవెన్యూ పరిధిలోని 316 సర్వే నంబర్‌లో మొత్తం సుమారు 6 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ప్రభుత్వం ఈ భూమిని మొత్తం అసైన్డారులకు పంపిణీ చేశారు. సర్వే నెంబర్ 316కు ఆనుకుని పక్కనే ఉన్న సర్వేనెంబర్ 313, 314, 315, లలో( సబ్ అర్బన్ విల్లాస్)అర్బన్ లివింగ్ విల్లాస్ 316 లోని అసైన్ భూమిపై కన్నేసింది. విల్లాస్ కు వెళ్లే ప్రధాన దారి (40 ఫీట్ల మట్టి రోడ్డు) కోసం, అసైన్ దారుల నుండి కొనుగోలు చేసిందన్న ప్రచారం ఉంది. అయితే 2019 నుంచి 2020 వరకు అసైన్డ్ దారుల నుండి ఈ భూమిని అసైన్డ్ రైతుల నుంచి కొనుగోలు చేసి విల్లాస్ యాజ్యమాన్యం తన వెంచర్ కు 40 ఫీట్ల రోడ్డు వేసుకుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విల్లాస్ కు ఎదురుగ మరికొంత అసైన్ భూమిని, లీజ్ పేరుతో ఓ అపార్ట్మెంట్ కన్స్ట్రక్షన్ కంపెనీ షెడ్లు వేసింది. ఇలా శంకర్పల్లి పట్టణకేంద్ర రెవెన్యుపరిధిలోని 298, 316 లో మొత్తం 16 ఎకరాల అసైన్డ్ భూమి ప్రైవేటు ఆధీనంలోకి వెళ్ళింది. ప్రభుత్వం నిరుపేదలకు సాగు చేసుకుని ఇచ్చింది. అంతా కమర్షియల్ ఈ భూములలో అసైన్డ్ దారులు సాగుచేసుకున్న దాఖలాలు లేవు. భూములను అసైన్దారులు అమ్ముకోవడంతో ప్రైవేటు కార్పొరేట్ కంపెనీలకు అనువుగా మారింది.

**ఆర్డీవో ఆదేశాలు పత్త లేని ఎమ్మార్వో...**

శంకర్ పల్లి సబర్బన్ విల్లాస్ బరితెగింపు' ఈ విషయం పై శంకర్ పల్లి ఎమ్మార్వోను వివరణ కోరగా.. ఈ విషయం ఇప్పుడే తెలిసింది రెండు రోజుల్లో చర్యలు తీసుకుంటాం అని 4 రోజులు గడిచిన శంకర్ పల్లి రెవెన్యూ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. మళ్ళీ 28 న చేవెళ్ల రెవెన్యూ డివిజన్ అధికారి (ఆర్డీవో)కు ఫిర్యాదు చేశారు. ఈ భూములపై విచారణ చేయమని శంకర్ పల్లి ఎమ్మార్వోకు ఈ నెల 3 న ఆదేశాలు జారి చేశారు. అయినా శంకర్ పల్లి ఎమ్మార్వో ఇంతవరకు విచారణ చేయనితీరు అవినీతి ఆరోపణలకు అద్దంపడుతుందని స్థానిక ప్రజల విమర్శలు చర్చనీయఅంశంగా మారింది.

అసైన్డ్ భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. గతంలో ప్రభుత్వం నిరుపేదలకు కేటాయించిన భూముల్లో ఇప్పుడు రియల్టర్లు తిష్ట వేస్తున్నారు. నిబంధనల మేరకైతే ప్రభుత్వం ఇచ్చిన భూమిని ఎవరికీ అమ్మకూడదు. అసైనీ తదనంతం వారి వారసులకే దానిపై హక్కులుంటాయి. వారూ లేకుంటే ప్రభుత్వమే భూమిని స్వాధీనం చేసుకుంటుంది. అసైన్డ్ భూమిలో అసైనీ రైతు వ్యవసాయ అవసరాల కోసం తాత్కాలికంగా గుడిసెలు వంటివి వేసుకోవచ్చు తప్ప.. అసైనీలైనా, వేరే ఎవరైనా శాశ్వత నిర్మాణాలు చేయొద్దు. ఈ భూమిలో క్రయవిక్రయాలు, లీజులు చెల్లవు. పీవోటి 9/77 చట్టం ప్రకారం అసైన్డ్ భూములను ఇతరులకు అమ్మడం, తాకట్టు పెట్టడం, కౌలుకు ఇవ్వడం, దానం చెయ్యటం మరి ఏ విధమైన అన్యాక్రాంతం చేయకూడదని పి ఓ టి చట్టం 9/77 పేర్కొంది. ఈ భూములను అమ్మిన, కొనుగోలు చేసిన కబ్జా చేసిన ప్రభుత్వం పిడి యాక్ట్ కేసులు నమోదు చేస్తుందని తెలిసు, అయినా కొందరు రియల్ ఎస్టేట్ బడా కంపెనీల యాజమాన్యాలు నిబంధనలకు తూట్లు పొడిచి, అసైన్డ్, పోరంబోకు ప్రభుత్వ భూములను దర్జాగా కబ్జా చేస్తున్నారు. దీనికి కారణం ప్రభుత్వ భూములు కాపాడాల్సిన రెవెన్యూ అధికారుల నిస్సహాయత, కొందరు అవినీతి రెవెన్యూ అధికారుల సపోర్టుతో అక్రమార్కులు బరితెగించి అక్రమాలకు పాల్పడుతున్నారు. క్రయవిక్రయాలకు అవకాశం లేని అసైన్డ్ భూములను కొనేందుకు కొందరు రిలయల్టర్లు, వెంచర్ నిర్వాహకులు ప్రయత్నించారు. అసైన్డ్ భూములను రియల్టర్లకు విక్రయించడం కోసం కొందరు స్థానికులు ముందుండి వ్యవహారం నడిపించిట్లు ప్రచారం సాగుతుంది. అసైన్డ్ భూములను కొన్నా రిజిస్ట్రేషన్లు చేసుకోవడం కష్టమని తెలిసినా నోటరీతో విక్రయాలు జరిపారు. అసైన్డ్ భూములు క్రయవిక్రయాలు జరిపితే తగు చర్యలు తీసుకుంటామని ఓ వైపు అధికారులు చెబుతున్నా మాటలు కోటలకే పరిమితమవుతున్నాయి. అసైన్ దారులే ఆక్రమణలకు సూత్రదారులయ్యారు. అమ్మకూడదని తెలిసి లీజ్ నోటరీ పేరుతో అడ్డదారిలో విక్రయిస్తున్నారు.

**ప్రభుత్వ భూమి మట్టు మాయం**

ప్రభుత్వ భూములు కబ్జా గురవుతున్నాయి. మరోవైపు ప్రభుత్వం పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. ఇంత అక్రమాలు జరుగుతుంటే ప్రభుత్వ భూములను కాపాడాల్సిన మండల రెవెన్యూ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ పై నేరుగా రెవెన్యూ శాఖ అధికారి ఫిర్యాదు(లిఖిత పూర్వకంగా) చేసి 10రోజులు గడిచిన, చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. శంకర్ పల్లి మండల కేంద్రంలోని బిల్ల అకౌంట్ (ప్రైవేట్)వెంచర్ నిర్వాహకులు ఏకంగా సుమారు 2 ఎకరాల ప్రభుత్వ (పోరంబోకు) భూమిని కబ్జా చేసి వెంచర్ పరిధిలో కలిపేసుకుని చుట్టూ కాంపౌండ్ నిర్మించారు. ఇదే విషయమై శంకర్ పల్లి రెవెన్యూ శాఖ అధికారి డిప్యూటీ ఎమ్మార్వోకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి పది రోజులు గడుస్తున్న చర్యలు తీసుకోలేరు.

జిల్లాలో ఎక్కడ చూసినా భూముల ధర ఎకరా కోట్ల రూపాయలలో పలుకుతుంది. గతంతో పోలిస్తే పెట్టుబడిదారులు ఇతర రంగాలను కాదని చాలావరకు భూముల కొనుగోళ్లపైనే దృష్టి సారిస్తున్నారు. కొందరు రియల్టర్లు, పెట్టుబడిదారులు తక్కువధరలకు భూములు కొని ఎక్కువ మొత్తంలో వ్యాపారం చేయాలనే కాంక్షతో అసైన్డ్ భూములపై కన్నేశారు. ఇవి కొనడానికి, అమ్మడానికి వీల్లేదని చట్టం చెప్తున్నా అడ్డదారులను వెతుకుతూ చౌకగా భూములు కాజేశారు.

**శంకర్ పల్లి సబ్అర్బన్ విల్లాస్ యాజమాన్యం ఇష్ట రాజ్యం**

తాజాగా రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలకేంద్రంలోని రెవెన్యూ పరిధిలో సుమారు 60ఏళ్ల క్రితం భూములులేని నిరుపేదలకు సర్వే నెం.285, 286, 289,316 లలో సుమారు 16 ఎకరాల 32గుంటల భూమిని 41 మందికి ప్రభుత్వం అసైన్‌మెంట్ పట్టాలిచ్చింది. వీరిలో 90శాతం మంది ఎస్సీ లబ్ధిదారులు కాగా, పదిశాతం ఇతర వర్గాలున్నారు. వీరిలో ఎవ్వరు ఈ భూములను సాగు చేసుకుంటున్న దాఖలాలు లేవు. మార్కెట్లో భూముల ధరలు అమాంతంగా పెరగడంతో శంకర్ పల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 316 లో 6 ఎకరాల 15 గుంటలుభూమి విక్రయించినట్టు తెలుస్తుంది. ఇందులో భాగంగానే 316 లో చిన్న శంకర్ పల్లి విలేజ్ రోడ్డు కు ఆనుకుని ఉన్న సుమారు 3 ఎకరాల అసైన్ భూమిని గ్రామానికి చెందిన కొందరు బ్రోకర్లు శంకర్ పల్లి" సబ్ అర్బన్ విల్లాస్"(వెంచర్ ) యాజ్యమాన్యంతో కుమ్మక్కయ్యి లబ్ధిదారులతో మాట్లాడి అసైన్ భూములను విక్రయించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అసైన్ దారులకు ఒక్కొక్కరికి 20 లక్షల చొప్పున ఇప్పించినట్లు తెలిసింది. ఆ నోటా ఈ నోటా వ్యవహారం కాస్తా బయటికి పొక్కడంతో, అసైన్ దారులు ఈ భూములు అమ్మలేదని, కేవలం లీజ్ కు ఇచ్చామని చెపుతున్నారు. కాని ప్రైవేట్ విల్లాస్ వెంచర్ నిర్వాహకులు (శంకర్ పల్లి సబ్అర్బన్ విల్లాస్) ఈ భూముల్లో నుండి 40 ఫీట్ల రోడ్డు వేసి ఆక్రమించారు. విల్లాస్ నిర్వాహకులు త్వరలో ఈ రోడ్డు సీసీ రోడ్డు వేసే ప్రయత్నంలో ఉన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. శంకర్ పల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 316లో సుమారు ఎకరాలు అసైన్డ్ భూమి ప్రైవేట్ ఆధీనంలోకి వెళ్లిందని ఆరోపణలు ఉన్నాయి.

## గర్భంలో శిశువు మృతి.. అసలు కారణం వారే

**తాండూరు ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**పురిటి నొప్పులతో బాధపడుతూ ఆసుపత్రికి వెళ్లిన గర్భిణికి ప్రసవం చేయాల్సిన వైద్యాధికారి, ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దీంతో గర్భంలోనే శిశువు మృతి చెందిన సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరు మాత శిశు ఆసుపత్రిలో సంఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటనకు వైద్యుల నిర్లక్ష్యమే కారణం అంటూ బంధువులు ఆరోపిస్తూ బోరుమని విలపించారు. వివరాల్లోకి వెళ్తే వికారాబాద్ జిల్లా తాండూరు మండలం గౌతపూర్ గ్రామానికి చెందిన ఆశమ్మ భర్త లాలప్పలకు పెళ్లి అయిన 9 సంవత్సరాల తర్వాత మొదటి సరిగా గర్భం దాల్చింది. కుటుంబ సభ్యులు సంతోషంతో తెలిపోయారు. ఈ క్రమంలో గత 9 నెలలుగా గర్భిణీ పిండం మోస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం తీసుకుంటూ ఉంది. అయితే గత నెల 24వ తేదీన ఆమెకు డెలివరీ డేట్ ఇవ్వగా మరి కొంచెం ఆలస్యం అయింది. బుధవారం వేకువజామున పురిటి నొప్పులతో బాధపడుతున్న ఆశమ్మ తాండూరు మాత శిశువు ఆసుపత్రికి తరలించారు. ఉదయం ఆశమ్మను చూసిన వైద్య సిబ్బంది, ఆశమ్మను స్కానింగ్ తీసుకోని రావాలని వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. ఆసుపత్రిలో ఉన్న స్కానింగ్ ఉదయం 10 గంటల తరువాతనే చేస్తాం అనడంతో చేసేది ఏమి లేక పట్టణంలోని ప్రయివేట్ స్కానింగ్ సెంటర్ ని ఆశ్రయించారు. ప్రయివేట్ లో స్కానింగ్ లో చేయించగా గర్భంలో ఉన్న శిశువు మృతి చెందినట్లుగా తెలిసింది. తీరా మాత శిశువు ఆసుపత్రికి వచ్చి వైద్యులకు చూయించగా, వైద్యులు కూడా గర్భంలో ఉన్న శిశువు మృతి చెందినదని కబురు చెప్పారు. దీంతో భర్త లాలప్ప బోరుమని విలపించారు. 9 సంవత్సరాల తర్వాత పుట్టాల వాల్సిన సంతానం పుట్టకపోవడంటతో బంధువుల రోదనలు అక్కడ ఉన్నవారికి కలిచివేసింది. ఉదయమే వైద్యులై సకాలంలో స్పందించి ఉంటే తనకు పుట్టబోయే శిశు ఏమి కాకుండా ఉండేదని బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే వైద్యులు మాత్రం తమ తప్పు ఏమి లేదంటూ సరైన సమాధానం మీడియాకు ఇవ్వకుండా పొంతనలేని సమాధానం ఇచ్చారు. దీనిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేదాని పై ఆశక్తి నెలకొంది.



## రోనాల్డ్‌రాస్‌కు క్యాట్‌లో ఊరట

- తెలంగాణలోనే కొనసాగేలా ఉత్తర్వులు
- రోనాల్డ్‌రాస్‌ను తెలంగాణలోనే కొనసాగించాలని డీవోపీటీకి క్యాట్ ఆదేశం
- విభజన వేళ రోనాల్డ్‌రాస్‌ను ఏపీకి కేటాయించిన డీవోపీటీ
- క్యాట్‌ను ఆశ్రయించి దాదాపు పదేళ్లు తెలంగాణలోనే విధులు నిర్వహించిన రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్ ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం)** సీనియర్ ఐఏఎస్ అధికారి రోనాల్డ్ రాస్‌కు క్యాట్ (కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్)లో ఊరట లభించింది. ఆయనను తెలంగాణకు కేటాయించాలంటూ డీఓపీటీని క్యాట్ ఆదేశించింది. ప్రస్తుతం ఆయన ఏపీలో విధులు నిర్వర్తిస్తున్నారు. మరో ఐఏఎస్ అధికారి శివశంకర్ క్యాట్‌లో ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఏపీకి కేటాయించాలంటూ క్యాట్ ఆదేశాలు జారీ చేసినా డీఓపీటీ అమలు చేయలేదంటూ ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

**మళ్లీ క్యాట్‌ను ఆశ్రయించిన శివశంకర్**

శివశంకర్ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ క్యాట్ శివశంకర్‌ను ఏపీకి కేటాయించాలంటూ గతంలో జారీ చేసిన ఆదేశాలను 4 వారాల్లోగా అమలు చేయాలంది. కొంత గడువు ఇవ్వాలని డీఓపీటీ తరఫు న్యాయవాది కోరినప్పటికీ దాన్ని పరిగణనలోకి తీసుకోని కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ 4 వారాల్లో అమలు చేయాలంటూ నోటీసులు జారీ చేసింది. రాష్ట్ర విభజన సందర్భంగా అఖిల భారత సర్వీసు అధికారులను ఏపీ, తెలంగాణకు కేటాయిస్తూ డీఓపీటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ కొంత మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు క్యాట్‌ను ఆశ్రయించారు. తమ విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకోకుండా డీఓపీటీ కేటాయింపులు చేసిందని పిటిషన్లలో కోరారు.

**అసలేం జరిగిందంటే?**

ఏపీ నుంచి తెలంగాణకు కేటాయించాలని కొంతమంది అధికారులు కోరగా తెలంగాణ నుంచి ఏపీకి కేటాయించాలని మరికొంత మంది అధికారులు కోరారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల విజ్ఞప్తి మేరకు క్యాట్ ఆదేశాలు జారీ చేసింది. సుదీర్ఘ వాదనల తర్వాత అఖిల భారత సర్వీసు అధికారుల వినతులను మరోసారి పరిగణలోకి తీసుకొని కేటాయింపులు చేయాలని హైకోర్టు ఆదేశించింది. దీంతో అధికారులు మరోసారి డీఓపీటీకి విజ్ఞప్తి చేశారు. స్థానికత, ఇతర అంశాలను పరిగణనలోకి తీసుకొని తాము కోరుకున్న రాష్ట్రంలో కేటాయించాలని కోరారు. కానీ డీఓపీటీ మాత్రం ఈ విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకోకుండా రాష్ట్ర విభజన సందర్భంగా చేసిన కేటాయింపుల ఆధారంగానే కొనసాగాలని మరోసారి ఉత్తర్వులను జారీ చేసింది. దీంతో రోనాల్డ్ రోస్ తెలంగాణ నుంచి ఏపీకి, శివశంకర్ ఏపీ నుంచి తెలంగాణకు వచ్చి విధుల్లో చేరారు. విధుల్లో చేరినప్పటికీ డీఓపీటీ ఉత్తర్వులను క్యాట్‌లో మరోసారి సవాల్ చేశారు. ఈ పిటిషన్లపై వాదనలు విన్న కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ వారు కోరుకున్న రాష్ట్రాల్లో కేటాయించాలని డీఓపీటీని ఆదేశించింది.



## బహుజనుల రాజ్యాధికారమే భవిష్యత్తు పోరాట లక్ష్యం

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్
- సిద్ధాంతంతో పోరాడితేనే రాజ్యాధికారం సాధ్యమన్న ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం ప్రిన్సిపాల్ డాక్టర్ ఖాసీం

**బిజినేపల్లి, ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**కేంద్రం లో, రాష్ట్రాల్లో బహుజనుల రాజ్యాధికారమే భవిష్యత్తు పోరాట లక్ష్యంగా ముందుకు సాగుతామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని బీసీ సంఘం నాయకులు గంగనమోని కిరణ్, నాయినోళ్ల బాల్‌రాజు గౌడ్, దళిత బహుజన సంఘం రాష్ట్ర నాయకుడు మంగి విజయ్‌లతో కలిసి ఆవిష్కరించారు. పూలే విగ్రహావిష్కరణ కమిటీ అధ్యక్షుడు అంతటి రాజేందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే చట్ట సభల ఎన్నికల్లో జనాభా దా మాషా ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ఆయా పార్టీలు సీట్లు కేటాయించకపోతే అన్ని స్థానాల్లో బహుజనులు పోటీలో ఉండి గెలిచి సత్తా చాటాలని అన్నారు. అనగారిన వర్గాల ప్రజలంతా ఏకతాటిపై వచ్చి ఐకమత్యం తో బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయ కుడిని ఎమ్మెల్యేగా, ఎంపీగా గెలిపించుకుంటేనే రాజ్యాధికారం మన చేతుల్లో ఉంటుందన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం ప్రిన్సిపాల్ డాక్టర్ ఖాసీం మాట్లాడుతూ సిద్ధాం తంతో పోరాటం చేస్తేనే బహుజనుల రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. సిద్ధాంతం రూపొందించిన మహనీయుడు మహాత్మా జ్యోతిరా వు పూలే విగ్రహాన్ని ఆవిష్కరించు కోవడంతోనే ఆగిపోకుండా ఆయన చూపినబాటలో సాగాలన్నారు. అంతకు ముందు ప్రొఫెసర్లు డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్, డాక్టర్ సాయి బాబా, బీ సీ రాష్ట్ర నాయకుడు దిలీపాచారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడారు. గిద్దె రాంనర్సయ్య, రేలారే గంగ, జయప్రకాశ్, డప్పు లక్ష్మణ్, రాజు, విజయకాం త్‌ల ఆటపాటలు ఆకట్టుకున్నాయి. పూలే విగ్రహావిష్కరణ మహోత్సవానికి ఆరు వేల మందికి పైగా బహుజనులు హాజరై విజయ వంతం చేయడంపై నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. మండల బీసీ సంఘం గౌరవ అధ్యక్షుడు వెంకటస్వామి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు భగవంత్ గౌడ్, సత్యశీల సాగర్, రామన్ గౌడ్, రఘుబాబు, రాము నాయక్, గంగారం అశోక్, గోవిందు, నాగరాజు, గంగన మోని తిరుపతయ్య, శ్రీను, తుమ్మల అల్లోజీ, కరిగళ్ల దశరథం, విల్సన్, దేశెట్టి రాజేష్, మల్లేష్‌గౌడ్, పృధ్వీరాజు, సుదర్శన్, దామోదర్, కిషోర్, విజయ్ తదితరులు ఉన్నారు.

## ఆసుపత్రిలో మాస్క్‌తో.. మార్క్ శంకర్! ఫోటో వైరల్


**హైదరాబాద్ ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రెండవ కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్ అగ్నిప్రమాదంలో చిక్కుకుని గాయపడిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ఒక చిన్నారి మృతి చెందడంతో పాటు 30 మందికి గాయాలయ్యాయి. మార్క్ శంకర్‌కి కూడా చేతులు, కాళ్లపైన గాయాలయ్యాయి. అగ్ని ప్రమాదంలో దట్టమైన పొగ పీల్చడంతో ఊపిరితిత్తులతోకి పొగ చేరినట్టు వైద్యులు వెల్లడించారు. ఐసీయూలో అతడికి చికిత్స అందిస్తున్నారు. అయితే ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మార్క్ శంకర్ ఫొటో ఒకటి బయటికి వచ్చింది. ఈ ఫొటో చూస్తే ప్రమాద భయం ఇంకా అతనిలో కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుంది. బిక్కు బిక్కు మంటూ ఆక్సిజన్ మాస్క్‌తో మార్క్ శంకర్ ఆ ఫొటోలో కనిపిస్తున్నారు. చేతులను చూస్తే వేడికి బొబ్బలు వచ్చినట్లుగా కనిపిస్తున్నాయి. ప్రమాద స్థాయి చూస్తే నిజంగా ఈ ప్రమాదం నుంచి మార్క్ శంకర్ బయటపడటం అదృష్టంగా భావిస్తున్నారు. అగ్నికిలలు ఎగిసిపడుతున్న క్రమంలో తప్పించుకునే మార్గం తెలియక.. రెస్క్యూ టీమ్ వచ్చి రక్షించే దాక పిల్లలంతా ఏడుస్తూ భయంతో పరుగులు తీయడంతో మానసికంగా వారు బెదిరిపోయారని స్పష్టమవుతోంది. మార్క్ శంకర్‌ను చూసేందుకు ఇప్పటికే తండ్రి పవన్ కల్యాణ్ తో పాటు మెగాస్టార్ చిరంజీవి దంపతులు సింగపూర్ ఆసుపత్రికి చేరుకున్నారు. ఇదిలా ఉండగా సంబంధిత ప్రమాదంపై టోమాటో స్కూల్ యాజమాన్యం స్పందిస్తూ ఓ లేఖను విడుదల చేసింది. ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతున్నదని, దయచేసి ఎవరి ప్రైవసీకి భంగం కలిగించవొద్దంటూ కోరింది.



## జిల్లా కేంద్రంలో డాగ్ స్క్వాడ్ తనిఖీలు

**వికారాబాద్ ఏప్రిల్ 09(ప్రజాక్షేత్రం):** వికారాబాద్ పట్టణంలోని ముఖ్య ప్రాంతమైన రైల్వే స్టేషన్, బస్ స్టాండ్స్ మార్కెట్లలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశ్యం ప్రజల భద్రతను కాపాడడం, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువుల గుర్తింపు, నేర చర్యలకు అడ్డుకట్ట వేయడం, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించడం అని తెలిపారు. అంతేకాకుండా, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల అక్రమ రవాణాను అడ్డుకోవడం కూడా ఈ తనిఖీల ప్రధాన భాగంగా పేర్కొన్నారు. తనిఖీల సమయంలో అధికారులు ప్రజలతో మమేకమై, చట్టబద్ధంగా, మర్యాదపూర్వకంగా తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు గమనించినా లేదా శాంతి భద్రతల విషయంలో సందేహాలు ఉన్నా, వెంటనే డైల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ ప్రజలకు తెలియజేశారు.

# రామ్ చరణ్ నిర్మాణంలో అకీరా సినిమా



పవన్ కల్యాణ్ కుమారుడు అకీరానందన్ ఎంట్రీ కోసం అభిమానులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఈ విషయంపై అకీరా నందన్ తల్లి రేణూదేశాయ్ క్లారిటీ ఇచ్చారు. పవన్ కల్యాణ్ కొడుకు అకీరా నందన్ ఎంట్రీపై ఎప్పుడూ ఏదో ఒక వార్త వినిపిస్తూనే ఉంటుంది. ఈ నడుమ ఎక్కువగా వినిపిస్తున్న రెండు రూమర్లు కూడా ఉన్నాయి. పవన్ కల్యాణ్ ఓజీ సినిమాలో అకీరా ఎంట్రీ ఇస్తున్నారనేది. అలాగే రామ్ చరణ్ నిర్మాణంలో అకీరా గ్రాండ్ ఎంట్రీ ఉంటుందనేది. ఈ రెండింటిపై తాజాగా రేణూ దేశాయ్ క్లారిటీ ఇచ్చారు. తాజాగా ఆమె ఓ పాడ్ కాస్ట్ ప్రోగ్రామ్ లో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ.. 'అవన్నీ వాస్తవాలు కాదు. ఇప్పటికే నేను చాలా సార్లు చెప్పాను. అకీరాకు తనంతట తాను సినిమాల్లోకి రావాలని ఉందని చెబితే.. స్వయంగా నేనే నా ఇన్ స్టా ద్వారా ఆ విషయం అందరికీ చెప్తాను. అప్పటి వరకు ఇలాంటి రూమర్లు ఆపేయాలని నేను కోరుకుంటున్నాను' అంటూ తెలిపింది.

'నా కొడుకును బిగ్ స్క్రీన్ పై చూడాలని అందరికంటే ఎక్కువగా నాకే ఉంది. నేను సినిమాల్లో నటించాను. వాళ్ల నాన్న పెద్ద హీరో. వాళ్ల ఫ్యామిలీ మొత్తం యాక్టింగ్ లోనే ఉన్నారు. కాబట్టి అకీరా కూడా పెద్ద హీరోగా ఎదిగితే చూడాలని నాకు ఎంతగానో ఉంది. కానీ నేను ఎప్పుడూ ఫోర్స్ చేయను. వాడికి ఏది చేయాలనిపిస్తే అదే చేయమని చెబతాను. యాక్టింగ్ అయినా లేదంటే ఇంకేదైనా సరే. ఏ పని చేసినా నాకేం బాధలేదు. కానీ తప్పుడు పనులు చేయకుండా ఉండాలి. అదే నేను కోరుకుంటాను. ప్రస్తుతం అతను ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఏదైనా నేనే చెబుతాను. అప్పటి వరకు యూట్యూబ్ లో తంబ్ నైల్స్ పెట్టడం ఆపేయండి' అంటూ కోరింది.

# ఏజ్ గ్యాప్ .. అయితే ఏంటీ?



సికిందర్ సినిమా కన్నా అందులో నటించిన సల్మాన్ ఖాన్, రష్మిక మధ్య ఉన్న 31ఏళ్ల ఏజ్ గ్యాప్ హాట్ టాపిక్‌గా మారింది. రష్మికకు, ఆమె తండ్రికి లేని ఇబ్బంది మీకెందుకు అంటూ సల్మాన్ సైతం కాస్త సీరియస్ అయ్యారు. రష్మిక పెళ్లి చేసుకుని ఆమెకు కూతురు పుడితే ఆమెతో కూడా నటిస్తానని సల్మాన్ కుండబద్ధలు కొట్టారు. ఈ విషయంలో సల్మాన్‌కు సినీ ప్రముఖులు, అభిమానులు అండగా నిలుస్తున్నారు. ఇక ఇదే సమయంలో తమన్నా భాటియా, బాలీవుడ్ సీనియర్ హీరోయిన్ రవీనా టాండన్ కుమార్తె రషా తడానీ ఫ్రెండ్‌షిప్, వారిద్దరి మధ్య ఉన్న వయసు తేడా గురించి కూడా వార్తలు వస్తున్నాయి. రషా కంటే తమన్నా 15 ఏళ్లు పెద్దది కావడంతో అంత చిన్న పిల్లతో మీకు స్నేహం ఏంటీ? అంటూ ప్రశ్నిస్తున్నారు.

తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తమన్నా ఈ వార్తలకు చెక్ పెట్టారు. రషా నేను ఓ పార్టీలో కలిశామని.. అలా మా ఇద్దరి మధ్య స్నేహం కుదిరిందని, మేం చాలా సన్నిహితంగా ఉంటున్నామని తమన్నా తెలిపారు.

వయసు విషయంలో మాకు ఎలాంటి ఇబ్బంది లేదని.. మనసుకు నచ్చినవాళ్లతో కాసేపు ఆనందంగా ఉండటంలో తప్పేం ఉందని మిల్కీబ్యూటీ ప్రశ్నించారు. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.





# తమిళ హీరోతో త్రివిక్రమ్ మూవీ..!

డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ తన విలక్షణమైన కథన శైలి, సంభాషణలు, మరియు మంచి హాస్యంతో తెలుగు సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటాడు. ఇప్పటివరకు అతను పవన్ కళ్యాణ్, అల్లు అర్జున్, మహేష్ బాబు వంటి స్టార్ హీరోలతో సూపర్ హిట్ సినిమాలు తీశాడు. తాజాగా త్రివిక్రమ్ తమిళ స్టార్ హీరోతో సినిమా చేయబోతున్నాడు.

త్రివిక్రమ్ మరియు ధనుష్ కలిసి ఒక సినిమా చేసే అవకాశం గురించి ఇటీవల కొన్ని వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ధనుష్, కూడా తెలుగు సినిమా దర్శకులతో కలిసి పని చేయడానికి ఆసక్తి చూపిస్తున్నాడు.

ఆ మధ్య తెలుగు డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వంలో "సార్" అనే సినిమాలో నటించాడు. ఆ సినిమా తెలుగు, తమిళ భాషల్లో మంచి విజయం సాధించింది.

ఈ నేపథ్యంలోనే మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో ధనుష్ ఒక సినిమా కోసం చర్చలు జరుగుతున్నట్లు సమాచారం.

ప్రస్తుతం ఈ విషయంపై అధికారిక ప్రకటన ఏదీ రాలేదు. త్రివిక్రమ్ ప్రస్తుతం అల్లు అర్జున్‌తో ఒక సినిమా చేసే పనిలో ఉన్నాడని, కానీ అల్లు అర్జున్ ముందు అట్లీ తో సినిమా చేయబోతున్నాడు. అందకే ఈ గ్యాప్ లో ధనుష్ తో ఒక సినిమాని గురూజీ ప్లాన్ చేస్తున్నాడు. ఈ సినిమా ఒక ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ లేదా యాక్షన్ డ్రామాగా రాబోతుంది. అయితే ఈ సినిమా అధికారిక అప్‌డేట్ కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు.



# తెలుగు డైరెక్టర్‌తో హృతిక్ రోషన్..!

ప్రస్తుతం బాలీవుడ్ స్టార్ హీరోలు అంతా తెలుగు, తమిళ డైరెక్టర్స్ తో సినిమాలు చేయడానికి ఇష్టపడుతున్నారు. ఈ క్రమంలో సల్మాన్ ఖాన్, షారుక్ ఖాన్, రాణిబీర్ కపూర్ ఇప్పటికే సౌత్ దర్శకత్వంలో నటించారు.

త్వరలోనే గోపీచంద్ మలినేని బాలీవుడ్ సినిమా "జాట్" ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా మరో తెలుగు డైరెక్టర్ బాలీవుడ్‌లో అరంగేట్రం చేయడానికి సిద్ధమవుతున్నాడు. బాబీ కొల్లి "డాకు మహారాజ్" సినిమా హిట్టుతో ఫుల్ ఫామ్ లో ఉన్నాడు. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ తో సినిమా చేయబోతున్నాడు అని సమాచారం.

ఇప్పటికే బాబీ హృతిక్ రోషన్ ను కలిసి ఒక స్టోరీ లైన్ చెప్పి ఒప్పించాడు అని సినీ వర్గాల్లో టాక్ నడుస్తుంది. బాబీ హృతిక్ కోసం ఒక పక్క కమర్షియల్ మాస్ మసాలా స్క్రిప్ట్‌ను సిద్ధం చేస్తున్నాడు. ఈ ఏడాదిలోనే వీరిద్దరి సినిమా సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది. ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ నిర్మించబోతున్నారు అని సమాచారం. ప్రస్తుతం, హృతిక్ రోషన్ 'వార్ 2' సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా పూర్తి అవగానే బాబీతో సినిమా చేయనున్నాడు.


PRINTED, PUBLISHED AND OWNER BY K PRAVEEN KUMAR, PRINTED AT M R PUBLICATIONS, #631880, VANASTHALIPURAM, RANGA REDDY (DIST), HYDERABAD, TELANGANA 500070. PUBLISHED AT H.NO. 250 SHANKAR PALLY, RANGA REDDY, HYDERABAD, TELANGANA 501203. EDITOR : K PRAVEEN KUMAR. PHONE NUMBER 9177920459, EMAIL ID : PRAJAKSHETRAM1@GMAIL.COM, HTTPS://PRAJAKSHETRAM.IN, RNI NO. TELTEL/12330